ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..



**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల, జిల్లా, వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ  ఎడిటర్ : టి రామకృష్ణ  సంపుటి : 01  సంచిక : 121 శనివారం 24-5-2025


## కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా: కోమటిరెడ్డి



**హైదరాబాద్ :** ఆర్టిఫిషియల్ లేఖను కూడా సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఆపరేషన్ సింధూర్‌ని ప్రపంచమంతా కొనియాడింది: అమిత్ షా



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదానికి ధీటైన జవాబు ఇచ్చామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. ఆపరేషన్ సింధూర్‌పై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉగ్రస్థావరాలపై మెరుపుదాడులతో విరుచుపడ్డామని అన్నారు. పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు జరిగాయని.. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుంది పాకిస్థానే అని ప్రపంచమంతా తెలుసు అని పేర్కొన్నారు. పాకిస్థాన్ కూడా ఉగ్రవాద పోషకులుగా నిరూపించుకుంది అని తెలిపారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌ని ప్రపంచమంతా కొనియాడిందని.. సరిహద్దులను రక్షిస్తున్న జవాన్లకు సెల్యూట్ చేస్తున్నట్లు షా పేర్కొన్నారు. ఏప్రిల్ 22న పహల్‌గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాక్‌పై భారత వాయుసేన విరుచుకుపడింది. ముందుగానే పాక్‌లో ఉండే ఉగ్రస్థావరాలను గుర్తించి వాటిపై దాడి చేసింది. ఈ క్రమంలో భారత్ - పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. అయితే ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడంతో వాతావరణం ప్రశాంతంగా మారింది.

# రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తా


- బసవేశ్వరుడి స్ఫూర్తితో తెలంగాణలో పాలన - రేవంత్ రెడ్డి
- హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన పండితులు
- వేదమంత్రాల నడుమ బసవేశ్వరుడి విగ్రహం ప్రారంభం
- రూ. 494 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం



**సత్యమేవ జయతే - జహీరాబాద్ :** కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పస్తాపూర్ బహిరంగ సభలో సిఎం పాల్గొన్నారు. సభలో మంత్రులు కొండా సురేఖ, దామోదర, ఎంపి సురేష్ షెట్కార్ పాల్గొన్నారు. జిల్లా మహిళా సంఘాలు తయారు చేసిన స్టాళ్లను పరిశీలించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిందని, గత సిఎం కేంద్రం మీద అలిగి ఫామ్ హౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. చెరువు మీద అలిగితే ఎవరికి నష్టం.. మనకే కదా? అని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తానని చెప్పారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని.. సలహాలు ఇవ్వాలని సూచించారు. ప్రతిపక్ష నేత 40 ఏళ్ల అనుభవం ఉపయోగించి సలహాలు ఇవ్వాలని కోరారు. సిఎం పదవి దక్కలేదని అసెంబ్లీకి రాకుంటే ఎలా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుంటే.. ప్రజలే చూసుకుంటారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

సంగారెడ్డి జిల్లా హుగ్గెల్లిలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుని విగ్రహన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ప్రారంభించారు. బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి హెలికాప్టర్ లో జహీరాబాద్ కు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐజీ సత్యనారాయణ, ఎంపీ సురేష్ షెట్కర్, ఎంపీ కాంటెస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు తదితరులు హెలిపాడ్ వద్ద స్వాగతం పలికారు. హుగ్గెల్లిలో బసవేశ్వరుడి విగ్రహం వద్ద వేద పండితులు, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ పరితోష్ పంకజ్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బసవేశ్వరుడి విగ్రహ ప్రారంభోత్సవం

మిగతా 2లో



## ట్రంప్ మధ్యవర్తిత్వం కట్టుకథే.. తేల్చిచెప్పిన జైశంకర్

- ట్రంప్ మధ్యవర్తిత్వ వాదనను కొట్టిపారేసిన జైశంకర్
- భారత్-పాక్ కాల్పుల విరమణ ప్రత్యక్ష చర్చల ఫలితమే
- మూడో వ్యక్తి జోక్యం అవసరం లేదని స్పష్టీకరణ
- ఉగ్రవాదం ఆపితేనే పాక్‌తో చర్చలకు సిద్ధం
- పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత్ ఆందోళన
- పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సిందూర్' సక్సెస్

భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహించారన్న వాదనలను భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ తీవ్రంగా ఖండించారు. ఇటీవల ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా ద్వైపాక్షిక చర్చల ద్వారానే సాధ్యమైందని, ఇందులో మరో దేశ ప్రమేయం లేదని ఆయన స్పష్టం చేశారు. నెదర్లాండ్స్‌లో ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇది కేవలం భారత్, పాకిస్థాన్ దేశాలు నేరుగా పరిష్కరించుకోవాల్సిన విషయం" అని అన్నారు. సరిహద్దు దాటి జరుగుతున్న ఉగ్రవాదాన్ని అరికట్టే అంశానికి ప్రాధాన్యతనిస్తూ, పాకిస్థాన్‌తో చర్చలకు భారత్ ఎప్పుడూ సిద్ధంగానే ఉందని ఆయన

మిగతా 2లో



2లో

### 2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్‌ను వ్యతిరేకించాం: కిషన్ రెడ్డి

### రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థలను ఏపిలో ఏర్పాటు చేయండి

- రాజ్ నాథ్‌ను కోరిన చంద్రబాబు



2లో



2లో

### మా నీళ్లు ఆపితే మీ ఊపిరి ఆపుతాం..

### గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ - కవిత లేఖపై మంత్రి పొన్నం



2లో

# రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తా





అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ విశ్వగురు బసవేశ్వరుని స్ఫూర్తి, ఆలోచన విధానంతో బసవేశ్వరుని దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం జన గణనలో కుల గణన చేసి చూపెట్టిందని తెలియజేశారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ అడుగడుగున మహాత్మా జ్యోతి రావు పూలే, మహాత్మా గాంధీ, బసవేశ్వరుడు స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని ప్రజలందరికీ అందజేయాలని ఆయన ఆక్షించారని ఆయన సూచనలతోనే తెలంగాణలో కుల గణన చేసి చూపించామన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, ఎంపీ సురేష్ షట్కర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, జిల్లా లింగాయత్ సమాజా నాయకులు గురువులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన ప్రగతి బాట కింద శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 494.67 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు, కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత కేంద్రీయ విద్యాలయం అనంతరం పస్తాపూర్ సభాస్థలి వద్ద జహీరాబాద్ నియోజకవర్గంలో రూ.100 కోట్లతో నిర్మించిన 9 కిలో మీటర్ల గ్రీన్ కారిడార్ నిమ్జ్ రోడ్డు, రూ.100 కోట్లతో జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన రైల్వేపై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించారు. చిరాగ్‌పల్లి-ఇప్పపల్లి గ్రామాల మధ్య రూ.20 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం( గుమ్మడిదల) ప్రారంభించారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పస్తాపూర్ సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్ లను సందర్శించిన మహిళా సంఘాలతో ముచ్చటించారు.అనంతరం రూ.2 కోట్ల తో 3 షిఫ్ట్ ల వారిగా మహిళా సహకార సంఘాలు నిర్వహించబోయే ఇండియన్ ఆయిల్ ఔట్ లెట్ ను ప్రారంభించారు.

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా మద్దతుగా, వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. కుటుంబానికి మహిళే వెన్నుముక అని మహిళ రాణిస్తే కుటుంబం మొత్తం రాణిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షట్కర్, టీ జీ ఐఐ సీ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ ఎంపీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు, నిమ్జ్ అధికారులు, మేఫ్మా అధికారులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ నిమ్జ్ కోసం భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో రూ.100 కోట్లతో నిర్మించిన జహీరాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జిని, మాచనూర్ లో రూ.26 కోట్లతో నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవనాన్ని నేడు ఆయనప్రారంభించారు.

నియోజవర్గ వ్యాప్తంగా రూ.494.67 కోట్లతో చేపట్టబోయే పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలోని హుగ్గెల్లి చౌరస్తాలో బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. మెదక్ జిల్లాతో ఇందిరా గాంధీది విడదీయరాని అనుబంధమని తెలిపారు.

ఆమె మెదక్ ఎంపీగా కొనసాగుతుండగానే అమరులవ్వడం బాధకరమని అన్నారు. మెదక్ జిల్లాకు, దివంగత ప్రధాని ఇందిరా గాంధీకి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకుంటూ, "మెదక్ జిల్లా అంటే ఇందిరమ్మ, ఇందిరమ్మ అంటే మెదక్ జిల్లా" అని, ఇక్కడి ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ మరిచిపోదని అన్నారు. ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, అవసరమైన నిధులను కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. పటాన్‌చెరు ప్రాంతం ఒక మినీ ఇండియా లాంటిదని, ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలోనే ఈ ప్రాంతంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని సీఎం గుర్తుచేశారు. సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. జహీరాబాద్ అభివృద్ధిలో గీతారెడ్డి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

**గేట్‌వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్**

మెదక్ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేస్తామని అన్నారు. జహీరాబాద్ పారిశ్రామిక వాడ భూసేకరణలో అన్యాయం జరిగిందనే విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. భూములిచ్చిన రైతులకు పరిహారం పెంచామని తెలిపారు. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తామని కామెంట్ చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకుని పోతామని తెలిపారు. ముఖ్యంగా నారాయణ ఖేడ్ అభివృద్ధికి ప్రత్యేకంగా సమీక్ష చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం**

భవిష్యత్తులో మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని సీఎం అన్నారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద అభివృద్ధి చేస్తామని తెలిపారు. అందుకు త్వరలోనే నిధులు కూడా మంజూరు చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చి వెంటనే రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి చేశామని పేర్కొన్నారు. రైతు భరోసా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు.

గత ప్రభుత్వంలోని నాయకులు వరి వేస్తే ఉరే అని చెప్పేవారని రాష్ట్రంలో ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణిస్తున్నారని.. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత్ ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని అన్నారు. అదానీ, అంబానీలతో పోటీపడి వ్యాపారం చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సాయం తీసుకుంటాం**

రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకుంటామని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని చెప్పారు.

**ప్రతిపక్షనేతకు వినతి**

ప్రతిపక్ష నాయకుడికి తాను విజ్ఞప్తి చేస్తున్నాని, శాసనసభకు రావాలని, ప్రజా సమస్యలపై చర్చించాలని సీఎం అన్నారు. తాము ఏదైనా తప్పులు చేస్తే సూచనలు ఇవ్వండి.. సరిదిద్దుకుంటామన్నారు. అధికారంలో ఉంటేనే అసెంబ్లీకి వస్తామని మీరు అనుకుంటే.. ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. ప్రజాప్రతినిధులుగా నిత్యం ప్రజలకు అండగా ఉండాలని, గెలిచినా, ఓడినా ఎప్పుడూ ప్రజల్లోనే తాను ఉన్నానని చెప్పారు. సీఎం అయ్యాక కూడా తాను ఏనాడు అహంభావం ప్రదర్శించలేదని చెప్పారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసా పథకాన్ని అమలు చేశామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అదానీ, అంబానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తలతో పోటీ పడేలా మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. స్థానికంగా చక్కెర పరిశ్రమ ఏర్పాటు కోసం రైతులు సహకార సంఘంగా ఏర్పడితే, నిమ్జ్‌లో వంద ఎకరాల భూమి కేటాయించడంతో పాటు అవసరమైన నిధులు కూడా మంజూరు చేయిస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఈ సభలో సీఎం చేసిన ప్రకటనలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ట్రంప్ మధ్యవర్తిత్వం కట్టుకథే.. తేల్చిచెప్పిన జైశంకర్

పునరుద్ఘాటించారు. "మేము చర్చలకు ఎప్పుడూ సిద్ధమే, కానీ ఆ చర్చలు సీరియస్‌గా ఉండాలి, ఉగ్రవాదాన్ని ఆపే విషయంపై దృష్టి సారించాలి" అని జైశంకర్ వివరించారు.గతంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ రెండు దక్షిణాసియా దేశాల మధ్య 'వేల సంవత్సరాల సంఘర్షణ'లో శాంతి నెలకొల్పడానికి అమెరికా సహాయపడిందని పేర్కొన్నారు. అయితే, కశ్మీర్ సమస్యతో పాటు ఇతర ఉద్రిక్తతలు పూర్తిగా ద్వైపాక్షిక అంశాలని, వీటికి బయటి మధ్యవర్తిత్వం అవసరం లేదని భారత్ మొదటి నుంచీ స్పష్టం చేస్తూ వస్తోంది.1947లో దేశ విభజన నాటి నుంచి భారత్-పాకిస్థాన్ సంబంధాల చారిత్రక సంక్లిష్టతలను కూడా జైశంకర్ ఈ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. గిరిజన మిలీషియాల ముసుగులో పాకిస్థాన్ సైనికులను కశ్మీర్‌లోకి పంపడంతోనే ఆ దేశ వైఖరి మొదలైందని, వీరిలో కొందరు యూనిఫాంలో, మరికొందరు సాధారణ దుస్తుల్లో ఉన్నారని తెలిపారు. చాలా సంవత్సరాలుగా పాకిస్థాన్ తీవ్రవాద మార్గాన్ని అనుసరిస్తూ, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాదాన్ని ఉపయోగించి భారత్‌పై ఒత్తిడి తెస్తోందని ఆరోపించారు. ఉగ్రవాదుల టార్గెట్‌గా భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు భారత్ దృఢ సంకల్పంతో ఉందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి లాంటి మరో ఘటన జరిగితే భారత్ చూస్తూ ఊరుకోదన్నారు. అమాయకుల ప్రాణాలు తీసే ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు ఆపరేషన్ సిందూర్ ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుందన్నారు.. వారు ఎక్కడుంటే అక్కడికెళ్లి మట్టుపెడతామని హెచ్చరించారు.నెదర్లాండ్స్‌కు చెందిన ఓ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, దాని తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య చోటు చేసుకున్న పరిణామాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందా అని వారు అడిన ప్రశ్నకు జైశంకర్ సమాధానం ఇస్తూ.. భారత్ ఉగ్రవాదాన్ని ఎప్పటికీ సహించదని. పహల్గామ్ లాంటి దాడులకు పాల్పడుతూ అమాయకుల ప్రాణాలు తీసే ఉగ్రవాదలును మట్టుపెట్టాలనే లక్ష్యంతోనే భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టిందని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ఒక నిర్ధిష్టమైన లక్ష్యం ఉందని.. పహల్గాం లాంటి ఉగ్రదాడులు జరిగితే వారిని మట్టుబెట్టేందుకు ఆపరేషన్ సిందూర్ కొనసాగుతూనే ఉంటుందని ఆయన అన్నారు. ఉగ్రవాదులు పాకిస్తాన్‌లో ఉన్న వదిలిపెట్టమని.. వారు ఎక్కడ దాకున్న వారు ఉన్న చోటుకు వెళ్లి మరీ అంతమొందిస్తామని ఆయన అన్నారు.తర్వాత పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి గురించి జైశంకర్ మాట్లాడుతూ, "ఇటీవల భారతదేశం పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తలు నెలకొన్నాయి దాని కారణం భారత్‌లోని జమ్మూకాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి. పచ్చని పర్యావణాన్ని ఆస్వాధించేందుకు వచ్చిన 26 మంది అమాయక పర్యాటకులను మతం అడిగి మరి ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఇది భారత దేశాన్ని తీవ్రంగా కలిచి వేసింది. అంతే కాకుండా కాశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన పర్యాటకానికి హాని కలిగించింది అని ఆయన అన్నారు. మతపరమైన విభేదాలను సృష్టించే ఉద్దేశ్యంతో ఈ దాడి జరిగిందన్నారు.పహల్గామ్ దాడికి ప్రతీకారంగా 7 తెల్లవారుజామున భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టిందన్నారు. ఈ ఆపరేషన్‌తో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూకాశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని ఆయన తెలిపారు. దీని ఫలితంగా జైష్-ఎ-మొహమ్మద్ , లష్కరే-తోయిబా ( హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని ఆయన చెప్పుకొచ్చారు. ఈ దాడి తరువాత, పాకిస్తాన్ నియంత్రణ రేఖ వెంబడి జమ్మూకాశ్మీర్ లలో సరిహద్దుల ప్రాంతాల్లో ప్రతీకార దాడులకు పాల్పడిందని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్న భారత్ తర్వాత పాకిస్తాన్‌లోని వైమానిక స్థావరాలపై దాడి చేసి పాక్‌లోని ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేసిందన్నారు. ఇక ఆ తర్వాత మే 10న, రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో పరిస్థితులు సద్దుమణిగాయని తెలిపారు.

# గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ - కవిత లేఖపై మంత్రి పొన్నం

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ఆరోపణలకు బలం చేకూర్చేలా ఎమ్మెల్సీ కవిత లేఖ ఉందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ లో నేడు మీడియాతో మాట్లాడుతూ ఏనాడు బీజేపీ , బీఆర్ఎస్ పార్టీలు వేరు కాదనే విషయం మరోసారి వెలుగులోకి వచ్చిందని అన్నారు. ఆ రెండు పార్టీల వ్యవహారం గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ అన్న చందంగా ఉందని మండిపడ్డారు. బీజేపీ ఎందుకు బీఆర్ఎస్ ను ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ ప్రశ్నిస్తే.. రాజకీయం అన్నారని.. ఇప్పుడు అదే విషయంలో కేసీఆర్ కూతురే అడుగుతుందని, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ రహస్య ఒప్పందాలు**

ఇటీవల కాలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందాలు చేసుకున్నాయని మంత్రి ప్రభాకర్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గులాబీ పార్టీకి పూర్తిగా సరెండర్ అయిపోయిందంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో బీజేపీపై కేసీఆర్ ఎలాంటి కామెంట్ చేయకపోవడాన్ని కవిత జీర్ణించుకోలేకపోయిందని, అందుకే అన్ని విషయాలను ఆమె లేఖ ద్వారా బయటపెట్టిందని అన్నారు. కవిత రాసిన లేఖపై కేటీఆర్ తో పాటు హరీశ్ రావు కూడా సమాధానం చెప్పాలని మంత్రి పొన్నం అన్నారు.

ఎంఎల్ సి కవిత నేరుగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై విమర్శలు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దీనిపై పార్టీ అధ్యక్షుడు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, హరీష్ రావు లు ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. గతంలో తెలంగాణ సగటు మనిషికి ఉన్న అనుమానం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు బలీయంగా నిజ నిర్ధారణ జరిగే విధంగా కవిత లేఖ ఉందన్నారు. కవిత ) అడిగిన ప్రశ్న కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలోని కొంత మంది బిజెపితో ఎందుకు స్నేహపూర్వకంగా ఉంటున్నారని అడిగారు.

కరీంనగర్ ఫిలిం సొసైటీ లో సామాజిక ఉద్యమకారుడు, గొప్ప మానవతావాది, లోక్ సత్తా ఉద్యమ నాయకుడు నరేడ్ల శ్రీనివాస్ విగ్రహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. గతంలో 10 సంవత్సరాల నుంచి కేంద్రంలో ఉన్న బిజెపితో బిఆర్ఎస్ ఎందుకు స్నేహంగా ఉన్నారని కాంగ్రెస్ అడిగితే రాజకీయమన్నారని మండిపడ్డారు. ఇంత పెద్ద ఎత్తున రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ప్రజాస్వామ్యానికి అవసరం లేని పార్టీ బిఆర్ఎస్ అని, సొంత కూతురే కార్యకర్తల బాధలని లేవనెత్తి అధ్యక్షుడికి లేఖ రాసిందని, కనీసం కార్యకర్తలను కలవలేని పరిస్థితి ఉందని వాళ్లే చెప్పుకుంటున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపణలు చేశారు.

కెసిఆర్ చెబితేనే కిషన్ రెడ్డిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయని, ఇప్పుడు కవిత కూడా అదే అంశాన్ని ప్రస్తావించారని, దీనికి బిఆర్ఎస్ నుండి ముఖ్య నాయకులు లేదా కెసిఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ చిట్ చాట్ పెట్టి కవిత లేఖ బాంబును డైల్యూట్ చేసేందుకు కాంగ్రెస్ ని విమర్శించారని, కెటిఆర్ ముందు కవిత లేఖలో ప్రస్తావించిన అంశంపై స్పందించాలని, బిజెపిపై బిఆర్ఎస్ ఎందుకు విమర్శలు చేయడంలేదని ప్రశ్నించారు. 2001 నుండి పార్టీలో ఉన్నవారిని ఎందుకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడంలేదని పొన్నం ప్రభాకర్ అడిగారు.

## 2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్‌ను వ్యతిరేకించాం: కిషన్ రెడ్డి

హైదరాబాద్: సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ కవిత లేఖ తండ్రి, కూతురుకు సంబంధించినదని అన్నారు. కవిత లేఖపై సాయంత్రం స్పందిస్తానని అన్నారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

## రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థలను ఎపిలో ఏర్పాటు చేయండి

**- రాజ్ నాథ్‌ను కోరిన చంద్రబాబు**

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌ను భారత రక్షణ, ఏరోస్పేస్ రంగాల భవిష్యత్తుకు ఒక మూలస్తంభంగా తీర్చిదిద్దే ప్రణాళికలలో భాగంగా థీమాటిక్ డిఫెన్స్ హబ్‌లు, డీఆర్‌డీఓ (రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ) అనుబంధ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఉత్కృష్టతా కేంద్రాలు) కేంద్రాలను ఎపిలో ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ ను ఎపి సిఎం చంద్రబాబు కోరారు.. భారతదేశాన్ని రక్షణ రంగంలో స్వావలంబన దిశగా నడిపించే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన వివరించారు.. ఈ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో పలు డిఫెన్స్ సంస్థలు ఏర్పాటు చేయాలని, అందుకు తమ ప్రభుత్వం అని విధాల సహకరిస్తుందని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నేడు రక్షణ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో రాజ్ నాథ్ ను కలసి వివిధ ప్రతిపాదనలను అందజేశారు. ఈ భేటీలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ముఖ్యంగా రక్షణ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రూపొందించిన సమగ్ర ప్రణాళికపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో జరిగిన సమావేశం అద్భుతంగా, ఫలవంతంగా సాగిందని తెలిపారు. ఇక రాష్ట్రంలో వ్యూహాత్మక మౌలిక సదుపాయాల కల్పన, విధానపరమైన నూతన ఆవిష్కరణల ద్వారా రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ప్రోత్సాహకరమైన స్పందన, మద్దతు పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మా నీళ్లు ఆపితే మీ ఊపిరి ఆపుతాం"

**- భారత్‌ను హెచ్చరించిన పాక్ సైనిక ప్రతినిధి**

**- సింధు జలాలపై భారత్‌కు పాక్ ఆర్మీ తీవ్ర హెచ్చరిక**

**- ఉగ్రవాది హాఫీజ్ సయీద్ వ్యాఖ్యలను పునరుద్ఘాటించిన పాక్ సైనిక ప్రతినిధి**

**- "మా నీళ్లు ఆపితే, మీ ఊపిరి ఆపుతాం" అంటూ వ్యాఖ్య**

**- ఉగ్రవాదానికి మద్దతు ఆపే వరకు ఒప్పందం నిలిపివేత అని భారత్ స్పష్టం**

**- ఆక్రమిత కశ్మీర్‌ను ఖాళీ చేయడంపైనే చర్చలన్న భారత విదేశాంగ శాఖ**

**- రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవన్న ప్రధాని మోదీ**

**- చావుదెబ్బ తిన్నా, తీరు మారని పాక్.. భారత్‌ను మళ్లీ హెచ్చరించిన పాక్ మేజర్ జనరల్!**

చావుదెబ్బ తిన్నా తీరు మారలేదు. భారత్ దాడులతో బెంబేలెత్తిపోయినా పాక్ మారలేదు. ఆ దేశానికి చెందిన సైనికాధికారి అడ్డగోలుగా మాట్లాడారు. భారతదేశం ఉగ్రవాద శిబిరాలను కూల్చివేసిన తర్వాత పాకిస్తాన్ దుష్ట నీతిని బహిర్గతం చేయడానికి ప్రపంచ దౌత్యపరమైన మెరుపుదాడిని ప్రారంభించింది భారత్. అయినా పాక్ పాలకులకు ఏమాత్రం బుద్ధి రాలేదు. చావుదెబ్బ తిన్నా తీరు మారలేదు. భారత్ దాడులతో బెంబేలెత్తిపోయినా పాక్ మారలేదు. ఆ దేశానికి చెందిన సైనికాధికారి అడ్డగోలుగా మాట్లాడారు. భారతదేశం ఉగ్రవాద శిబిరాలను కూల్చివేసిన తర్వాత పాకిస్తాన్ దుష్ట నీతిని బహిర్గతం చేయడానికి ప్రపంచ దౌత్యపరమైన మెరుపుదాడిని ప్రారంభించింది భారత్. అయినా పాక్ పాలకులకు ఏమాత్రం బుద్ధి రాలేదు. పాకిస్తాన్ సైనిక ప్రతినిధి ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతున్నట్లు కనిపించింది. పాక్ వర్సిటీలో నిర్వహించిన సభలో, ప్రస్తుతం ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (%×ఝా=%) 22వ డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న పాకిస్తాన్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి భారత్‌ను మళ్లీ హెచ్చరించారు. ఆయన నోట మరోసారి ప్రపంచ ఉగ్రవాది మాటలను ప్రతిధ్వనించారు. భారత్‌పై ప్రపంచ ఉగ్రవాది హాఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలనే షరీఫ్ చౌదరి నోట వెలువడ్డాయి. భారతదేశం సింధు జలాల ఒప్పందం(ఐడబ్ల్యుటి) నిలిపివేయడంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "మీరు మా నీటిని అడ్డుకుంటే, మేము మీ ఊపిరిని అడ్డుకుంటాము" అని అన్నారు.

అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రకటన లష్కరే తోయిబా (ఎల్ఈటీ) చీఫ్ , 26/11 దాడుల సూత్రధారి హాఫీజ్ సయీద్ దీర్ఘకాలంగా చేస్తున్న వాక్చాతుర్యాన్ని ప్రతిధ్వనిస్తుంది. ఆసక్తికర విషయం ఏమంటే, షరీఫ్ చౌదరి తన తండ్రికి ఒసామా బిన్ లాడెన్‌తో ఉన్న సంబంధాల కారణంగా విచారణను ఎదుర్కొంటున్నాడు. 9/11 ముంబై దాడుల తర్వాత వారాల్లో ఆయన ప్రపంచ ఉగ్రవాద నిఘా సంస్థల పరిశీలనలో ఉన్నాడు.పహల్గామ్ దాడి జరిగిన ఒక రోజు తర్వాత, పాకిస్తాన్‌పై విధించిన శిక్షాత్మక చర్యలలో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వం వహించిన సింధు జలాల ఒప్పందం కుదిర్చింది. 1960 నుండి భారతదేశం-పాకిస్తాన్ మధ్య సింధు నది తోపాటు దాని ఉపనదుల నీటి పంపిణీ, వినియోగాన్ని నియంత్రిస్తోంది. పహల్గామ్‌లో దారుణమైన ఉగ్రవాద దాడి తరువాత పాకిస్తాన్ నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది పాక్. ఈ ఒప్పందానికి మధ్యవర్తిత్వం వహించిన ప్రపంచ బ్యాంకు కూడా ప్రస్తుత వివాదాన్ని పరిష్కరించడానికి జోక్యం చేసుకోదని స్పష్టం చేసింది. పహల్గామ్ దాడితో సరిహద్దు ఉగ్రవాద సంబంధాలకు ప్రతిస్పందనగా మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్' ప్రారంభించింది. ప్రధానంగా మూడు స్పష్టమైన లక్ష్యాలు.. సైనిక, రాజకీయ, మానసిక వంటి మూడింటినీ అధిగమించారు. ఈ క్రమంలోనే యూసుఫ్ అజార్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ వంటి అగ్రనేతలతో సహా 100 మందికి పైగా ఉగ్రవాదులను ఈ ఆపరేషన్‌లో విజయవంతంగా నిర్మూలించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఇప్పుడు 33 దేశాలకు దౌత్యపరమైన ప్రపంచవ్యాప్త చర్యను ప్రారంభించింది.


సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో భారత్‌కు పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది హాఫీజ్ సయీద్ గతంలో ఉపయోగించిన పదజాలాన్నే ఆయన పునరుద్ఘాటించడం గమనార్హం. ఉగ్రవాదాన్ని ఆపేంత వరకు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ తీసుకున్న నిర్ణయంపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన సభలో మాట్లాడుతూ, "మీరు మా నీటిని అడ్డుకుంటే, మేము మీ ఊపిరిని అడ్డుకుంటాం" అని చౌదరి భారత్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించినట్లు సమాచారం. 2008 ముంబై దాడుల సూత్రధారి, లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ కూడా గతంలో ఇదే తరహా బెదిరింపులకు పాల్పడ్డాడు.

ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన అనంతరం, ఏప్రిల్ 23న భారత్ సింధు జలాల ఒప్పందంలోని కొన్ని భాగాలను నిలిపివేసింది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం, సింధు నది మరియు దాని ఉపనదుల నీటి పంపకాలకు సంబంధించినది. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ గురువారం స్పందించింది.

ఉగ్రవాదం, చర్చలు ఒకేసారి సాగవని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించుకున్న భారత భూభాగాలను ఖాళీ చేయడంపై మాత్రమే భవిష్యత్తులో చర్చలు ఉంటాయని ఆయన తేల్చిచెప్పారు. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం విశ్వసనీయంగా, శాశ్వతంగా ఆపేంత వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేతలోనే ఉంటుందని జైస్వాల్ పునరుద్ఘాటించారు. "నీరు, రక్తం కలిసి ప్రవహించవు" అన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలను ఆయన గుర్తుచేశారు. అంతకుముందు, రాజస్థాన్‌లోని బికనీర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి మద్దతు కొనసాగిస్తే పాకిస్థాన్ "ప్రతి పైసా కోసం కష్టపడాల్సి వస్తుందని" హెచ్చరించారు. "భారతీయుల రక్తంతో ఆడుకోవడం ఇప్పుడు పాకిస్థాన్‌కు చాలా ఖరీదైన వ్యవహారంగా మారుతుంది" అని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## ఇంటింటికి సింధూరం.బిజెపి కీలక నిర్ణయం.

### ఆదిపరాశక్తి భక్తుడు మోడీ జీ



**శేరిలింగంపల్లి మే 23 ఈరోజు తెలంగాణ న్యూస్ దినపత్రిక**పాకిస్తాన్ ఉగ్రదాడులకు 26 మంది భారత్ జవాన్లు అమరులయ్యారు. ఈ సంఘటన గమనించిన దేశ ప్రధాని మోడీ తీవ్రమైన నిర్ణయం తీసుకుని సింధూర్ అనే పేరుతో పాకిస్తాన్ ను తుడిచి పెట్టాడు, ఇలాంటి ఘనత గల ప్రధానికి దేశ ప్రజలు వందనాలు తెలుపుతున్నారు,
ఈ ఘటన జరిగిన నెల రోజులు (మే 23) అయింది. ఇక, ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు. పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. కీలక ఉగ్రవాద స్తావరాల ను, ఉగ్రవాదులను కూడా ఈ ఆపరేషన్ ద్వారా మట్టు బెట్టారు.అయితే.. ఆ సమయంలో రాజకీయ పక్షాలు సహా దేశ ప్రజలు ముక్తకంఠంతో కేంద్రానికి మద్దతు ఇస్తున్న ట్టు ప్రకటించారు. కానీ. అనూహ్యంగా రాత్రికి రాత్రి ఆపరేషన్ సిందూర్‌ను ఆపేయడం.. పాక్-భారత్ మధ్య తృతీయ పక్షం అమెరికా జోక్యం చేసుకోవడం.. వంటి రెండు కీలక పరిణామాలు కూడా వివాదంగా మారాయి. అయితే.దీనిపై కేంద్రం ఇప్పటి వరకు స్పందించలేదు. రాత్రికి రాత్రి ఎందుకు ఆపరేషన్ ఆగిందని. మధ్యలో అమెరికా ఎందుకు జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. అంతేకాదు.. పార్లమెంటును ప్రత్యేకంగా కొలువుదీర్చి ఆపరేషన్ సిందూర్ అజెండాతో నాలుగు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని కూడా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కోరుతున్నారు. ఇలాంటి కీలక సందర్భంలో బీజేపీ జాతీయ నాయకత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ తాలూకు వేడిని ప్రజల్లో కనుమరుగు కాకుండా చూసేందుకు దేశవ్యాప్తంగా ఇంటింటికీ.'సిందూరం' పంచి పెట్టాలని.క్షేత్రస్థాయిలో సిందూర్ ఆపరేషన్‌ను ప్రజలకు వివరించాలని నిర్ణయించినట్టు పార్టీ వర్గాలు చెప్పాయి. శుక్రవారం.రాజస్థాన్‌లో పర్యటించిన ప్రధాని మోడీ. ఆపరేషన్ సిందూర్ విషయంపై మరో మూడు కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించిన కొన్ని గంటల్లోనే బీజేపీ అగ్రనాయకులు ఢిల్లీలో భేటీ అయి.ఇంటింటికీ సిందూరం పంచాలని.ఆపరేషన్ సిందూర్ తాలూకు విజయాలను ప్రత్యేక కరపత్రంగా రూపొందించి స్థానిక భాషలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని నిర్ణయించింది. అంతేకాదు.రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లోనూ ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన కటౌట్లను ఏర్పాటు చేయాలని కూడా బీజేపీ అగ్రనాయకులు నిర్ణయించారు. దీనిపై ప్రధాని మోడీతో సంప్రదించి. ప్రకటించనున్నట్టు బీజేపీ అగ్రనేత, ఉత్తరాది ఎంపీ చెప్పారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది

### షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పిశెట్టి కరుణాకర్

### కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



షాద్నగర్. ఈరోజు తెలంగాణ. మే 23కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని, రేవంత్ రెడ్డి సర్కార్ లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులతో పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మాణానికి నోచుకోవడం గొప్ప విషయమని షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పిశెట్టి కరుణాకర్ అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమానికి డైరెక్టర్ తిప్పిశెట్టి కరుణాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పేదల ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేదల సాధక బాధకాలు తెలుసుకొని గత ఎన్నికల సందర్భంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు దశలవారీగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రతిపక్షాలు చేసే అనవసర ఆరోపణలు విమర్శలు సరికావని ప్రభుత్వం పేదల అభివృద్ధి చేపట్టి గ్రామాల్లో ప్రగతి వెలుగులు ప్రసరించేందుకు కృషి చేస్తుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలతో గ్రామాల్లో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఉచిత బస్సు కరెంటు నుండి సన్న బియ్యం వరకు ఇందిరమ్మ గృహాల మంజూరు వరకు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని డైరెక్టర్ కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కమిటీ అధ్యక్షులు తిప్పిశెట్టి సుదర్శన్, ఉపాధ్యక్షులు వట్టెల లింగం యాదవ్, మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు, పామ్ శేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్వరూప్ కుమార్, గ్రామ రేషన్ డీలర్ శ్రీనివాస్, కర్ణకోట యాదజీ, పల్లె యాదయ్య, సూరం శీను, కారోబార్ రాజు, ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారుడు పరిగి శీను తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

### పెద ప్రజలకు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

### గ్రామ అధ్యక్షుడు రమేష్



**నర్సింహులపేట. ఈరోజు తెలంగాణ 23 మే. ప్రతినిధి కోమిర యాకయ్య** శుక్రవారం నర్సింహులపేట మండలం పెద్ద నాగారం స్టేజ్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చెయ్యడం జరిగింది. గ్రామంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఆదేశాలను సారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ సూచన మేరకు బాధితులు అసనాబాధ రమేష్ యశోద లకు విజ్ఞాన్ స్కూల్ దగ్గర్లో చెక్కులను పంపిణీ చెయ్యడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. సంవత్సర కాలంలోనే అనేక రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేశామని మరికొద్ది రోజుల్లోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజురి పాత్రలు అందజేస్తాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ బబ్బ సోమిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ కొమ్ము అనిల్ కాంగ్రెస్ నాయకులు బొబ్బ అశోక్ రెడ్డి మోహిన్ రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశం.

**శేరిలింగంపల్లి మే 23 ఈరోజు తెలంగాణ న్యూస్ దినపత్రిక**
శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్, కార్పొరేటర్లు మంజుల రెడ్డి, చందానగర్, వి. సింధు ఆదర్శ రెడ్డి, భారతి నగర్ డివిజన్, మేట్టు కుమార్ యాదవ్. పటాన్చెరువు డివిజన్, వి గంగాధర్ రెడ్డి. గచ్చిబౌలి డివిజన్, బి.రాజ్ కుమార్ యూసఫ్ కూడా డివిజన్, దేదీప్య వెంగళరావు నగర్ జగదీశ్వర్ గౌడ్, మాదాపూర్ డివిజన్, పుష్ప నగేష్ యాదవ్ రామచంద్రపురం డివిజన్ బల్దియా , అలాగే అన్ని సర్కిళ్ల ఉప కమిషనర్లు, సూపర్ టెండింగ్ ఇంజనీర్, గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్ మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషితో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది.
పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు




ఆదేశాలు జారీ చేశారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని,నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని , పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని,వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, నాలల విస్తరణ పనులు వేగవంతం చేయాలని తెలియచేశారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్ తెలియచేసారు.

# భూమిలేని దళితులకు ప్రభుత్వ భూముల పట్టాలివ్వాలి..

**కొల్లాపూర్, మే 23.( నా మాతృభూమి న్యూస్ ప్రతినిధి)**భూ భారతిలో భూములు లేని దళితులను గుర్తించి ప్రభుత్వ భూములలో కాస్తూ లో ఉన్న తమకు ప్రభుత్వ భూములను పట్టాలికి ఆదుకోవాలని జట్టపోలు గ్రామ మాల సామాజిక వర్గ కుటుంబీకులు కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పెంట్ల వెల్లి మండలం జటపోలు గ్రామం లోని మాలకులస్తులు శుక్రవారం రోజు కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్ నాయక్ కు వినతి పత్రము ను అంద జేశారు. ఈ సందర్భం గా జటపోలు గ్రామ మాల సామాజిక వర్గ దళితులు మాట్లాడుతూ శ్రీశైలం బ్యాక్ వాటర్ లో నీటి ముంపుకు గురైన జటప్రోలు గ్రామ ప్రజలకు ప్రభుత్వాల నుండి ఎలాంటి నష్టపరిహారాలు రాలేదు అని అన్నారు.
శ్రీశైల ప్రాజెక్టు నిర్మాణంలో కృష్ణానది నీటి ముంపులో మా బంగారు భూములను ఇండ్లను సర్వం యావదాస్తిని కోల్పోయామని, ఆ రోజు నుండి భూములు లేక కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ జీవిస్తున్నామని దళితులు అన్నారు.అయితే గత్యంతరం లేక జటప్రోలు గ్రామ శివారులో ఉన్న అతిపెద్ద సర్వేనెంబర్ 62 లో ఉన్న 400 ఎకరాల పై చిలుకు ప్రభుత్వ భూమి లో జటప్రోలు దళిత కుటుంబాలు ఇతర కులాల వ్యక్తులు గత కొన్ని సంవత్సరాల నుండి భూమిని చదును చేసుకుంటూ కాస్తు లో ఉన్నామని తెలియజేశారు. భూభారతి చట్టం లో పైలెట్ ప్రాజెక్టు కింద ఎన్నికైన పెంట్లవెల్లి మండలం లో జటప్రోలు గ్రామ దళితులు, గ్రామస్తులు ప్రభుత్వ భూమిలో కాస్తు లో ఉన్నామని భూమి పట్టాల కోసం దరఖాస్తులు చేసుకున్నామని దళిత కులాలకు చెందిన వ్యక్తులు తెలియజేశారు.
భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను గురువారం, శుక్రవారం పెంట్లవెల్లి రెవెన్యూ అధికారు పరిశీలించి 62 సర్వే నెంబర్ సైటు పై కి నేరుగా అధికారులు వచ్చి వాస్తవం గా దరఖాస్తు చేసుకున్న వ్యక్తులు కాస్తూ లో ఉన్నారో..? లేదో..? అని చూసి రికార్డు రాసుకున్నారు అని దళితులు తెలియజేశారు.



రామతీర్థం బావి నుండి మూల వాగు తోవ వరకు ఉన్న ప్రభుత్వ భూమి లో జటప్రోలు గ్రామం లోని పదో వార్డ్ అంబేద్కర్ కాలనీకి చెందిన 15 మంది మాల కులస్తులు గత 10 సంవత్సరాల నుండి అడవి లాంటి భూమిని జెసిపి ల సహాయం తో అలాగే వాళ్ళ నిరంతర శ్రమతో చదును చేసుకుని కబ్జాలో ఉన్నామని, అక్కడ ఉన్న భూమిని ప్రతి సంవత్సరం కొంత చదును చేసుకుని దాదాపు 15 మంది దళితులు 30 ఎకరాలలో కబ్జాలో ఉన్నామని దళితులు ఆర్డీవో బన్సీలాలకు తెలియజేశామని దళితులు తెలియజేశారు.
భూమి చదునుగా వ్యవసాయ యోగానికి తయారైన తర్వాత 62 సర్వే నెంబర్ కు పక్కనే ఉన్న మరొక నెంబర్ మంచాలకట్ట మాధవస్వామి నగర్ జటప్రోలు గ్రామాల అగ్రవర్ణాల రైతులు దళితులు చదును చేసుకున్న ఆ పొలాన్ని లాక్కుంటున్నారు అని ,లాక్కునేదే కాకుండా అందులో సిమెంటు కడీలు ఇనుప కంచెలు నాటి కబ్జా చేసుకుని దళితులను అనరాని మాటలు అంటూ గత పది సంవత్సరాల నుండి వారిని మాటలతో, చేతులతో దాడి చేస్తున్నారు అని జటప్రోలు గ్రామ దళితులు ఆర్ డి ఓ బన్సీలాల్ కు తమ గోడును తెలియజేసుకున్నారు. పెంట్లవెల్లి మండల కేంద్రానికి విచ్చేసిన కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ కు మండల తాసిల్దార్ కార్యాలయం లో భూభారతి చట్టం ద్వారా మాకు భూమి పట్టాలను ఇవ్వండి సార్ అని మాల కులస్తులు వినతిపత్రం అందించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కూడా వినతి పత్రం ద్వారా కలుస్తామని దరఖాస్తు అందుకున్న కొల్లాపూర్ ఆర్ డి ఓ పూర్తి విచారణ చేసి మీకు తగిన న్యాయం చేస్తామని పెంట్లవెల్లి తాసిల్దార్ ముందు జటపోలు దళితులకు ( మాల సామాజిక వర్గము వారికి) కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పెంట్లవెల్లి తాసిల్దార్ విజయ సింహ, రెవెన్యూ అధికారులు, జటప్రోలు గ్రామానికి చెందిన పదో వార్డ్ అంబేద్కర్ కాలనీ మాల కులస్తులు పాల్గొన్నారు.

# పక్కా ఇళ్లకు బిఆర్ఎస్ ఎగనామం..!



### కాంగ్రెస్ వచ్చాకే ఇందిరమ్మ గృహాల నిర్మాణం..

### మొగలిగిద్దలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

### జయమ్మకు నాడు భరోసా - నేడు ఇచ్చేశా

### పేదరాలికి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

### వీర్లపల్లి శంకర్

### షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”

**షాద్నగర్. ఈరోజు తెలంగాణ. మే 23** నిరుపేదలు పక్కా ఇండ్ల కోసం పరితపిస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లు ప్రజలకు పంగనామాలు పెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఇందిరమ్మ గృహాల నిర్మాణం కోసం పేదలు తహతహలాడుతున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామంలో జరిగిన ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకర్ ఎంపీడీవో బన్సీలాల్ తదితర సిబ్బంది కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత ఎన్నికలకు ముందు గ్రామంలో పర్యటించినప్పుడు జయమ్మ వెంకటయ్య అనే దంపతుల ఇంటి పరిస్థితి చూసి ప్రభుత్వం వస్తే తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. ఆనాడు గ్రామాల్లో పర్యటించే సమయంలో జయమ్మ ఇంటి పరిస్థితి ఒక కవర్ కప్పుకొని ఇద్దరు ఆడపిల్లలతో తాత్కాలిక గుడారంలో బిక్కుబిక్కుమంటూ ఉందని ఆమె పరిస్థితి చూసి జాలిపడి అప్పట్లో ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. ఆనాడే ప్రభుత్వం వస్తుందని పేదలకు ఇందిరమ్మ గృహాలు ఇస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. అందుకే ఈరోజు అధికారులతో తరలివచ్చి మొగలిగిద్దలో మొట్టమొదట జయమ్మ ఇంటికి ముగ్గు పోసి గృహ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లపాటు ప్రజలను మభ్యపెట్టి ఒక్క పక్క గృహం కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజలు ఎన్నో ఎదురుచూపులు చూసారని కానీ గత ప్రభుత్వాలు కనికరం చూపలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక పేదల బాధలను అర్థం చేసుకొని ఏడాదిలోపే నిర్ణయం తీసుకొని ఇప్పుడు గ్రామాల్లో ఇందిరమ్మ గృహాలను మొదటి విడుతలో మంజూరు చేశామని అన్నారు. ఇంకా అనేక విడతలుగా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసి చివరకు నిరంతరం ఇందిరమ్మ గృహాలను ఇచ్చే ప్రక్రియ చేపడతామని అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగలిగిద్ద గ్రామాన్ని సందర్శించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. గ్రామంలో కోట్ల రూపాయలు వెచ్చించి అటు విద్యాభివృద్ధికి, గ్రామ మౌలిక సదుపాయాలకు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మొగలిగిద్ద ఎంతో పెద్ద ఊరని
ఈ ఊరిని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బన్సీలాల్, సెక్రటరీ తేజస్విని, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కోట్ల శ్రీశైలం, శ్యాంసుందర్, శివలింగం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబటి రాజు, రాయికల్ సురేందర్, హాజీ, గిరిని పాషా, ర్యాకల వెంకటేష్, డీలర్ మల్లేష్, సుదర్శన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

శనివారం 24 మే 2025

# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ చందానగర్ సర్కిల్ కార్యాలయ ముట్టడించిన- యం సి పి ఐ (యు)

**నాయనమ్మ కుంట**

**వాకింగ్ ట్రాక్ ఎత్తు తగ్గించాలి**

**ఓంకార్ నగర్ వాసులను**

**వరద ముంపు నుండి రక్షించాలి**

**యం సి పి ఐ (యు ) ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి**

**కార్యాలయం ముందు ధర్నా**



**శేరిలింగంపల్లి ఈరోజు తెలంగాణ మే 23** ఈరోజు చందానగర్ సర్కిల్ కార్యాలయం ముందు ఓంకార్ నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా యం సి పీ ఐ (యు ) మియాపూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు జి లలితా అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి యం సి పీ ఐ( యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ లో వెనుకబడిన వర్గాలు నిరుపేదలు గత 25 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని ఆ సౌకర్యాలతో ఎలాంటి మౌలిక సదుపాయ లేకుండా గుంటలు తొవ్వుకొని నీరు త్రాగి అనారోగ్య బారిన పడుతున్నారు అయినా కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు హైటెక్ సిటీకి ఆమడ దూరంలో ఉన్న ఈ పేద ప్రజలకు పట్టించు కొనే నాధుడు లేకుండా పోయారు. స్థానిక కార్పొరేటర్ పేద ప్రజల ఓట్లు అవసరమే తప్ప వాళ్ళ అభివృద్ధికి ఎలాంటి చర్య తీసుకోకుండా బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు నాయనమ్మ కుంట చెరువు అభివృద్ధి పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని చెబుతూ చెరువు కట్టను తమ ఇష్టానుసారంగా మలుపుతూ పక్కనే ఉన్న ఆక్రమణదారులకు వంత పాడుతూ వారికి అనుకూలంగా చెరువు కట్టను మలుపులు తిప్పడంతో పేద ప్రకజలకు శాపంగా మారింది భారీ గా మట్టి ఎత్తు పోయడం వలన పక్కనే ఉన్న ఓంకార్ నగర్ వర్షం వచ్చినా మునిగిపోయి ఇండ్లలో వస్తున్నాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఓంకార్ నగర్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించకుండా చెరువు కట్ట ఎత్తు పెంచడం వలన ఇవన్నీ సమస్యలు తలెత్తుతున్నాయి ఈ సమస్య పలుసార్లు కార్పొరేటర్ మరియు అధికారుల దగ్గరికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు కాబట్టి ఈ రోజు యంసిపీఐ (యూ) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ ఎదురుగా మరియు చందానగర్ సర్కిల్ 21 కార్యాలయం ఎదురుగా బస్తీ వాసులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ప్రజా ఆందోళన ద్వారానే అధికారులు మరియు రాజకీయ నాయకుల మెడలు వంచి పనులు చేపిస్తామని అన్నారు. చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ ని కలిసి సమస్య వివరించగా వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలోయం సి పి ఐ( యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, పార్టీ గ్రేటర్ నాయకులు అంగడి పుష్ప, దీ విమల, డివిజన్ నాయకులు శివాని, జంగయ్య, ఇషాక్, బస్తీ వాసులు పాల్గొన్నారు

# టిబి రోగస్తులు భయపడాల్సిన అవసరం లేదు

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో టీబి**

**రోగులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ**

**టిబి అలర్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో**

**కిట్లు అందజేత**




**షాద్నగర్. ఈరోజు తెలంగాణ. మే 23**పూర్వం క్షయ (టీబి) వ్యాధి అంటే కచ్చితంగా చనిపోతామన్న భయం ఉండేదని, కానీ ఇప్పుడు టీబి పేషెంట్లకు ఎలాంటి భయం అవసరం లేదని మంచి పౌష్టికాహారం తీసుకుని మందులు వాడితే క్షయ వ్యాధి తగ్గిపోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో టీబి అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి సారధ్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. టిబి వ్యాధిగ్రస్తులకు తెలంగాణ ప్రభుత్వం మంచి ఖరీదైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు ప్రతి రోగికి ప్రతి నెల పోషకాహారం కోసం ప్రతి పేషంట్ యొక్క అకౌంట్లో వెయ్యి రూపాయలు జమ చేస్తుందని అన్నారు. క్రమం తప్పకుండా మందులు తీసుకున్నట్టయితే వారి ఆరోగ్యాలు మెరుగుపడతాయని అన్నారు. టీవీ అలర్ట్ ఆఫ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అందజేస్తున్న ఈ కిట్లను పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. సంస్థ పంపిణీ చేస్తున్న న్యూట్రిషన్ కిట్లలో మూడు కిలోల గోధుమపిండి మూడు కిలోల బియ్యం ఒక కిలో కందిపప్పు ఒక కిలో పల్లీలు మరియు అరకిలో బెల్లం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. క్షయ వ్యాధి లక్షణాలను డాక్టర్ విజయలక్ష్మి వివరిస్తూ.. రెండు వారాలకు మించి దగ్గు జ్వరము మరియు రాత్రిపూట చెమటలు పట్టడం బరువు తగ్గడం చాతిలో నొప్పి ఉన్నట్లయితే వారికి క్షయ వ్యాధి ఉండవచ్చని అన్నారు. ఈ లక్షణాలు ఉన్నవారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తెమడ పరీక్ష చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఎక్స్ రే కూడా తీసుకోవచ్చని దీనివల్ల రోగం ఉందా లేదా నిర్ధారించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ డాక్టర్ విష్ణు వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్ జి శ్రీనివాసులు మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి టిబి సూపర్వైజర్లురవికుమార్ షఫీ సంధ్య మరియు ఆరోగ్య సిబ్బంది అన్వర్ లింగం గౌస్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా.. నిధులు తెస్తా

**సంగారెడ్డి, మే 23: ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి** ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని అన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లైనా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అ న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు (శుక్రవారం) జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుంది అని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ



గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పుల బాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం చేశారు.ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. 'మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది' అని వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. ప్రతిపక్ష నేతల అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర, కొండా సురేఖ పాల్గొన్నారు..

# మురుగు నిరుతో తల్లడిల్లుతున్న దళిత కాలనీవాసులు.....

**పారిశుద్ధ పనులపై ఆగ్రహం.**

**మోరి నీరు పోయేలా చర్యలు చేపట్టాలని**

**డిమాండ్.**



**గన్నేరువరం ఈరోజు తెలంగాణ మే 23** మండలంలోని గునుకుల కొండాపూర్ దళిత కాలనీలో వర్షం పడితే మోరి నీళ్లతో ఇండ్లు నిండుతున్నాయని దుర్గంధంతో సతమతమవుతున్నామని వెంటనే మురుగునీరు వెళ్లిపోయే విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ కాలనీవాసులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగునీరు కాలువలలో చెత్తాచెదారం పెరిగి డ్రైనేజీ మూసుకు పోయినప్పటికీ గ్రామ పంచాయతీ సిబ్బంది మురుగు కాలువను శుభ్రం చేయడం లేదని, అధికారులు కనీసం కాలనీ వైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరద నీరు ఇంటిలోకి చేరి బియ్యము పప్పు సామాగ్రి తడిసిపోయాయని, రోడ్డుపై బురద పేరుకుపోవడంతో నడవడానికి కష్టమవుతుందని అన్నారు. మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు ఈగలతో రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి డ్రైనేజీ గుండా నీరు పోయే విధంగా చర్యలు చేపట్టాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కొరవి అనిత, కొరివి లక్ష్మి, బోయిని లచ్చవ్వ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టులకు ఈనెల 29 30 తేదీలలో "మన్ననూర్" లో శిక్షణ తరగతులు..







**కొల్లాపూర్, మే 23. (ఈ రోజు తెలంగాణ ప్రతినిధి)**నాగర్ కర్నూల్ జిల్లా లోని జర్నలిస్టులకు ఈ నెల 29,30 తేదీలలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యం లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఒక ప్రకటన లో తెలియజేశారని నాగర్ కర్నూల్ జిల్లా డిపిఆర్ఓ కిరణ్ కుమార్ తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా లోని అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం లో గల అమ్రాబాద్ మండల పరిధిలోని మున్ననూర్ ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో ఈ నెల 29, 30 వ తేదీలలో నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టులకు తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యం లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇట్టి శిక్షణా తరగతులకు హాజరు కావడానికి ఆసక్తి గల వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం లోని లక్ష్మణ్, కి (8555947018 ) 23-5-2025 నుంచి ఈ నెల 27.05.2025 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నమోదు చేయించు కోవాల్సిందిగా నాగర్ కర్నూల్ పౌర సంబంధాల అధికారి కిరణ్ కుమార్ నాగర్ కర్నూల్ జిల్లా లోని జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు.

## బొడ్డు శ్రీధర్ రెడ్డి కి నివాళులు అర్పించిన బిజెపి పార్టీ నాయకులు..



..**కొల్లాపూర్, మే 23. (ఈ రోజు తెలంగాణ ప్రతినిధి)** కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము( మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న ) చిన్నంబావి మండలం లోని లక్ష్మీ పల్లి గ్రామం లో గత సంవత్సరం ఇదే రోజున గుర్తు తెలియని దుండగుల "చేతి" లో హత్యకు గురైన బొడ్డు శ్రీధర్(52) రెడ్డి ప్రథమ వర్ధంతి సంతాప సభ శుక్రవారం రోజు లక్ష్మీ పల్లి గ్రామం లో జరిగినది.

ఈ ఇట్టి సంతాప సభ లో చిన్నంబావి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, తగరం ఉగ్ర నరసింహ, తగరం హిట్లర్ నరసింహ తగరం వకీల్ బాలకిష్ణయ్య , సాయి ప్రణీత్ గౌడ్, వడ్డేమాన్ కమిషనర్ నరసింహ, తగరం మద్దిలేటి వడ్డేమాన్ నిరంజన్ , తగరం కృష్ణ, తగరం శేషన్న, తోళ్ల నాగేంద్రం తదితరులు పాల్గొనీ బొడ్డు శ్రీధర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గుర్తు తెలియని దుండగుల చేతి లో హత్యకు గురైన బొర్డు శ్రీధర్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని నివాళు లు అర్పించిన నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## సీపీఐ మేడ్చల్ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

**డీజీ.సాయిలు గౌడ్, సీపీఐమేడ్చల్ జిల్లా కార్యదర్శి**




**మేడ్చల్. ఈరోజు తెలంగాణ. మే 23** ఈసీఐఎల్ కుషాయిగూడ బస్ డిపో ఎదురుగా ఉన్న బంజారా ఫంక్షన్ హాల్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 4వ మహాసభలను నిర్వహించనున్నట్లు సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ. సాయిలు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ. సాయిలు గౌడ్ మాట్లాడుతూపేద, మధ్య తరగతి,బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. పాలకవర్గాలు అధికారం కోసం తాపత్రయం పడి, ఎన్నికల వ్యవస్థను ధన దాహంతో నింపుతున్నారే తప్ప ప్రజా ఆమోదయోగ్యమైన విధానాలను అవలంభించడం లేదన్నారు. 25వ తేదీ ఉదయం 11గంటలకు ఈసీఐఎల్ చౌరస్తా నుండి బంజారా ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన, ప్రతినిధుల సభ నిర్వహించనున్నట్లు, ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సీపీఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ లు హాజరుకానున్నట్లు, ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుండి సీపీఐ శ్రేణులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, శంకర్ పాల్గొన్నారు.

## ఎడిటోరియల్

# ఒరిగిన విప్లవ శిఖరం

దండకారణ్యంలో అత్యున్నత సాయిధ పోరాట శిఖరం ధ్వంసమయింది. అది తమ బలగాలు సాధించిన అసాధారణ విజయమని సాక్షాత్తు దేశ ప్రధాని, హెూం మంత్రి ప్రకటించారు. ధ్వంసం చేసిన ఆ శిఖరం పేరు నంబాళ్ల కేశవరావు. మారు పేర్లు ఎన్నెన్నో! మారు వేషాలు లేనివాడు. 70 ఏళ్ల జీవితంలో, 45 ఏళ్లు నమ్మిన సిద్ధాంతం కోసం అజ్ఞాతంలోనే బతికినవాడు. మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కావడంవల్ల, ఆ స్థాయి నాయకుడు గతంలో, ఇలా చనిపోలేదు గనుక, దేశాధినేత గర్వంగా చెప్పుకున్నారు. ఇది, ఒక విధంగా కేశవరావు జీవిత విలువను పెంచింది. 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని పూర్తిగా తుడిచిపెట్టడమే ధ్యేయంగా, కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్' ప్రారంభించింది. ఎదురు కాల్పుల పేరుతో పెద్ద సంఖ్యలో మావోయిస్టులను చంపేస్తుంది. వారి వ్యూహం ప్రకారం కేశవరావును చంపడం ఘనవిజయమే! అగ్రనాయకుడని హతమార్చిన తర్వాత, పార్టీ ఇక బతకలేదన్న భావన కేంద్ర ప్రభుత్వానికి ఉంది.అరకు అడవుల నుంచి ప్రారంభమైన కేశవరావు సాయుధ పోరాట జీవితం అబూజ్ ఘడ్‌తో ముగిసింది. నిజానికి, కేశవరావు ఎన్‌కౌంటర్‌లో చనిపోయే సాదాసీదా నాయకుడు కాదు. అతడికి మూడంచెల భద్రతా వ్యవస్థ ఉంటుంది. అతడు యుద్ధ వ్యూహకర్త. మిలిటరీ ఎత్తుగడల్లో ఆరితేరినవాడు.సంచలనాలను సృష్టించిన దాడులకు రూపకర్త. అజ్ఞాతంగా ఎలా జీవించాలో, ఉద్యమ నాయకులకు పాఠాలుగా చెప్పినవాడు. పార్టీ రెగ్యులర్ దళాలకు సైతం ఎక్కువగా కనిపించేవాడు కాదు. అనేక రాష్ట్రాల అడవులను అధ్యయనం చేసినవాడు. దళాలకు కొత్తదారులను చూపించినవాడు. శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలంలోని జియ్యన్నపేటలో 1955లో జన్మించినా, ఇంటర్మీడియట్ వరకు ఈ జిల్లాలోనే చదువుకున్నా, 1968- 70 మధ్య జరిగిన శ్రీకాకుళం గిరిజన, రైతాంగ సాయుధ పోరాట ప్రభావానికి లోను కాలేదు. చదువు, కబడ్డీ, వాలీబాల్ తప్ప మరొక ధ్యాస లేనివాడు. తండ్రి టీచర్. కేశవరావు పుట్టిన తర్వాత కొన్నాళ్లకు తల్లి చనిపోయింది.తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. బిటెక్ చదవడానికి వరంగల్ వెళ్లిన తర్వాత, రాడికల్ విద్యార్థి సంఘం పరిచయమైంది. కొండపల్లి సీతారామయ్య, కెజి సత్యమూర్తిలతో సంబంధాలు ఏర్పడ్డాయి. అక్కడ ఎబివిపి విద్యార్థి సంఘంతో ఒక గొడవ జరిగి, ఒక విద్యార్థి మరణించినప్పుడు, ఆ కేసులో తొలి నిందితుడిగా, తొలిసారి అరెస్టు అయ్యారు. ఆ తరువాత ఆయన ఏనాడూ, పోలీసులకు దొరకలేదు. ఎంటెక్ చదువుతూ, మధ్యలోనే మానేసి, పీపుల్స్ వార్ ఏర్పాటైన రోజుల్లో, ఆ ప్రక్రియలో భాగస్వాములయ్యారు. సహజమైన ఉద్వేగం, ఇంజనీరింగ్ విజ్ఞానం కలబోసి ఆయుధాల తయారీలో నిపుణుడయ్యాడు. తొలిసారిగా, అరకు అడవుల్లోకి పార్టీ నాయకత్వం అతన్ని పంపించింది. అవి, కొత్తగా సాయుధ దళాలు ఏర్పడుతున్న రోజులు. బొబ్బిలికి చెందిన గంటి రమేష్ ఒక దళానికి నేతృత్వం వహించేవాడు. అతడు కూడా ఇంజనీరింగ్ విద్యార్థి. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబీకుడు.ఆ రోజుల్లోనే, కేశవరావు సొంత ఊరు వచ్చి, తన వాటా ఆస్తి కోసం తండ్రిని అడిగాడు. అది ఇస్తే పేదలకు పంచి వెళ్లిపోతానని చెప్పాడు. పిల్లల చదువులకే ఆస్తి ఖర్చుయిపోయిందని, ఇవ్వడానికి ఏమీ లేదని తండ్రి చెప్పేసాడు. కేశవరావు తన ఇంటికి రావడం అదే చివరిసారి. పెళ్లి పట్ల ఆసక్తి లేకుండా, పార్టీ గెరిల్లా దాడుల వ్యూహాల పట్ల నిరంతరం ఆలోచించడం అతనికి ఒక వ్యసనం అయింది. శ్రీలంకలోని ఎల్‌టిటి ఇ నిపుణలతో, బస్తరులో ఒక శిక్షణా శిబిరానికి ఆయన్ని పార్టీ ఎంపిక చేసింది. పేలుడు పదార్థాల తయారీ నుంచి, వాటిని అమర్చి, పేల్చే ప్రక్రియను నేర్చుకొని, తన సొంత జ్ఞానంతో మరింత మెరుగుపరచుకొని, పార్టీలో మిలిటరీ కమాండరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి, కొన్నాళ్లకు దానికి అతడే నాయకత్వం వహించాడు. అనేక రాష్ట్రాల్లో, అనేక సంచలనమైన దాడులకు అతడే రూపశిల్పి. పార్టీ నాయకత్వం పట్ల అతనికి ఆసక్తి లేకపోయినా, ముప్పాళ్ళ లక్ష్మణరావు (గణపతి) రాజీనామా తరువాత, పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ బాధ్యతలకు ముందే, కొన్ని రాష్ట్రాల, దేశాల్లోని ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారు.వ్యూహాలను పంచుకున్నారు. సరికొత్త ఆయుధాలను పార్టీకి సమకూర్చారు. అతనికి అనేక రహస్య స్థావరాలతో పరిచయాలు ఉన్నాయి.

# మళ్లీ విఫలమైన యూరప్



మన విక్రమార్కుని బేతాళ కథలు ఇంగ్లీషు, తదితర విదేశీ భాషలలోకి అనువాదమయాయో లేదో తెలియదు. ఒకవేళ అయిఉంటే ప్రస్తుత ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాను ఏదో విధంగా లొంగదీయాలనే యూరోపియన్ దేశాల విశ్వప్రయత్నాలను, ఆ ప్రయత్నాలు ప్రతిసారి విఫలం కావటాన్ని ప్రపంచ జర్నలిస్టులు, నిపుణుల ఆ కథలతో పోల్చి ఉండేవారు. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత యూరోపియన్ నాయకులకు కొత్త సమస్యలు వచ్చి పడ్డాయి. అవి, ఆయనను ఎట్లాగయినా సరే సైనికంగా తమతోపాటు ఉక్రెయిన్ పక్షాన నిలపాలనే యుక్తులు. కాని అవి కూడా ఫలించడం లేదు. అనగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి, యూరప్‌కు విక్రమార్కుడి బేతాళ శవం విషయమై డబుల్ వైఫల్యాలన్నమాట.అటువంటిదే ఈ నెల 1920 తేదీలలో మరొకసారి జరిగింది. అట్లా జరగటం ఇది ఎన్నవసారంటే ఎవరైనా లెక్కిస్తున్నారో లేదో తెలియదు గాని, ఆ లెక్క మన వద్ద మాత్రం లేదు. ఇంతకూ ఈసారి జరిగిందేమిటో చెప్పుకుందాము. ఉక్రెయిన్ యుద్ధాన్ని తాను పదవిని స్వీకరించిన 24 గంటలలో ముగిసేట్లు చేయగలనని ట్రంప్ తన ప్రచార సమయంలో ప్రకటించటం తెలిసిందే. ఆ మాటను మరీ అక్షరాల కాకున్నా త్వరగా ముగింపజేయటం అనే అర్థంలో తీసుకోవాలి. ఆ గడువులోగా తను ఆ పని చేయలేకపోయినా అందుకోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నమాట నిజం. ఆయన విధానాలను ఇతరత్రా తీవ్రంగా విమర్శిస్తున్నవారు కూడా తను యుద్ధ పిపాసి కాదని, ఉక్రెయిన యుద్ధం ముగియాలన్నది తన కోరిక అని, అందుకు ప్రశంసించాలనే అంటున్నారు.ఆ మేరకు గత రెండు వారాలలో జరిగిందేమిటన్నది చూస్తే, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీలను ట్రంప్ చర్చలకు ఒప్పించారు. రాజీలో ఉక్రెయిన్ వైపు నుంచి కొన్ని జరగాలని ట్రంప్ మొదటి నుంచి సూచిస్తున్న వాటిని ఈసారి కూడా ప్రకటించారు. అవి, రష్యా ఆక్రమణలోగల క్రిమియాను, దోన్‌బాస్‌లోని ప్రాంతాలను వారికి వదలివేయటం, ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వం ఇవ్వకపోవటం. ట్రంప్ ప్రయత్నాల ఫలితంగా గత మూడేళ్ల యుద్ధంలో మొదటిసారిగా రెండు దేశాల ప్రతినిధుల మధ్య ముఖాముఖి చర్చలు ఈనెల 9న టర్కీ నగరం ఇస్తాంబుల్‌లో జరిగాయి. వాస్తవానికి యుద్ధం ఆరంభమైన తొలి రోజులలోనే కొన్ని చర్చలు జరిగినా అపుడు కుదిరిన రాజీనుంచి ఉక్రెయిన్ ఉపసంహరించుకున్నందున వాటికి విలువ లేకుండా పోయింది. ఇస్తాంబుల్ చర్చల విషయానికి వస్తే, ఒక్క సమావేశంలోనే తుది పరిష్కారం రాగలదని ఎవరూ ఆశించలేరు. కాని, ఒక ఆరంభమంటూ జరిగితే క్రమంగా ముందుకుపోవచ్చు. ఆ విధంగా ఇస్తాంబుల్‌లో ఇరువురూ వెయ్యేసి మంది యుద్ధ ఖైదీలను మార్చుకునేందుకు అంగీకరించారు. చర్చలు ముందుకు సాగేందుకు రష్యా తన ప్రతిపాదనలు ముందుపెట్టింది.సమస్య అక్కడ మొదలైంది. ఉక్రెయిన్ కూడా తన ప్రతిపాదనలు చేసి తర్వాత మళ్లీ కూర్చోవచ్చు. చర్చలు ఎపుడైనా అట్లాగే సాగుతుంటాయి. కాని ఉక్రెయిన్ ఆ పని చేయక, వెంటనే 30 రోజుల పాటు బేషరతుగా యుద్ధ విరమణ జరిగితేనే తాము ముందుకు పోగలమన్నది. ఈ మాట గత నెల రోజులుగా అంటున్నా రష్యా అంగీకరించలేదు. ఆ 30 రోజులను ఉపయోగించుకుని సైన్యాలను, ఆయుధాలను మరింతగా నియోగించటం ఉక్రెయిన్ ఎత్తుగడ అని, అటువంటిది చేయబోమన్న హామీ లభించి, ఆ విషయమై తటస్థుల పర్యవేక్షణ ఉంటే మాత్రమే అంగీకరించగలమని రష్యా స్పష్టం చేసింది. ఇక్కడ గుర్తించవలసింది ఒకటున్నది. ఒకవేళ ఇందులో ఉక్రెయిన్ ప్రమేయం మాత్రమే ఉంటే ఒక విధంగా ఉండేది. కాని ఈ వ్యవహారం పొడవునా జెలెన్‌స్కీని వెనుక ఉండి నడుపుతున్న యూరోపియన్ యూనియన్ నాయకులు అందుకు సరిపడనివ్వలేదు. దానితో ఇస్తాంబుల్ చర్చలు అంతటితో నిలిచి పోయాయి.ఆ వెంటనే యూరోపియన్ నాయకులు తమ అజెండాను ముందుకు తెచ్చారు. అది, రష్యా కాల్పుల విరమణకు అంగీకరించటం లేదనే వాదన చేస్తూ ట్రంప్‌ను తమవైపు తిప్పుకోవటం. ఆయన గతంలోనే సమస్యకు రాజీ జరగాలంటూ ఉక్రెయిన్‌కు సహాయం ఆపివేయటం, రష్యా వాదనలు సమంజసమైనవని అభిప్రాయపడటం జరిగినప్పటి నుంచీ యూరప్, జెలెన్‌స్కీలు వ్యూహం సరిగా ఇదే. ట్రంప్‌ను ముగ్గులోకి లాగటం. వారికి శాంతియుతమైన పరిష్కారం ఎప్పుడూ ఇష్టం లేదు. ట్రంప్ రాకకు ముందు కూడా. ఇపుడాయన రాజీ ధోరణి చూపుతుండగా అటువంటిది జరగరాదని, తనన్ను మాజీ అధ్యక్షుడు బైడెన్ కాలంలోవలే ఉక్రెయిన్‌కు అనుకూలంగా రంగంలోకి తీసుకు రావాలని, రష్యాను ఓడించి తీరాలన్నది వారి పట్టుదల. ట్రంప్ కన్న ముందు బైడెన్ ఆ విధంగానే చేసినా రష్యాను ఓడించలేకపోయామని, ఉక్రెయిన్ భూభాగాలను రష్యా 20 శాతం వరకు ఆక్రమించుకున్నదని, యుద్ధం వల్ల ఉక్రెయిన్‌కు తీవ్రనష్టాలు జరుగుతున్నాయని, రష్యా పై అందరూ కలిసి దాదాపు 22,000 ఆంక్షలను విధించినా ప్రయోజనం లేకపోయిందని తెలిసి కూడా తమ ప్రయత్నాలు మానటంలేదు.మరొక వైపు స్వయంగా తమ ఆర్థిక, సైనిక శక్తులు బలహీనపడుతూ ప్రజాభిప్రాయం క్రమంగా వ్యతిరేకమవుతున్నా తమ ధోరణి మారటం లేదు.ఈ స్థితిలో అమెరికా కొత్త అధ్యక్షుని వైఖరి యూరోపియన్ నాయకులకు, వారికి బందీ అయిపోయిన జెలెన్‌స్కీకి పెద్ద సంకటంగా మారింది. అమెరికా తమ వెంట ఉన్నపుడే ఏమీ చేయలేనివారు తన అండలేనట్లయితే? అందువల్లనే ట్రంప్ గెలిచే సూచనలు ప్రచార సమయంలో కనిపించినప్పటి నుండి మొదలు కొని ఈ రోజు వరకు కూడా రకరకాలు ఉపాయాలతో ఆయన మనసు మార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. జెలెన్‌స్కీని రెచ్చగొట్టటం, ట్రంప్ వద్ద పుతిన్ వ్యతిరేక ప్రచారాలు, అమెరికా తోడ్పాటు లేకున్నా తాము ఎంతకాలమైనా సరే ఉక్రెయిన్‌కు మద్దతు నివ్వగలమనటం, తమ రక్షణ బడ్జెట్లు పెంచటం వంటివన్నీ అందులో భాగమే. ఇస్తాంబుల్ చర్చలు ప్రతిష్ఠంభనకు గురయ్యాయి గాని, వాస్తవానికి యూరోపియన్ నాయకులు అందుకు సన్నాహాలు అంతకు ముందు రోజులలోనే ఆరంభించారు. నెల రోజులపాటు బేషరతు సంపూర్ణ కాల్పుల విరమణ అనే మాట అందులో భాగమే.వారు చెప్పే దాని ప్రకారం తమ ప్రతిపాదనను రష్యా ప్రతి విషయంలో యథాతథంగా అంగీకరిస్తేనే శాంతికి సిద్ధపడినట్లు లెక్క. రష్యా తన పరిస్థితుల ప్రకారం ఎటువంటి షరతులు విధించరాదు. ఉక్రెయిన్ మాత్రం ఏ షరతులకూ ఒప్పుకోదు. వారు ఒప్పుకోనివ్వరు. చివరకు 30 రోజుల విరమణ మాట ట్రంప్‌తో కూడా అనిపించారు. ఆ వెనుక ఆయన ఇద్దరు అధ్యక్షులతో సుదీర్ఘంగా ఫోన్‌లో మాట్లాడి, ఇక చర్చలు మొదలవుతాయన్నారు. తీరా ఇస్తాంబుల్‌లో కూర్చునే సరికి యూరోపియన్ల వ్యూహం ముందుకు వచ్చింది. ఇందులోని ఉపాయం ఏమంటే, 30 రోజుల బేషరతుకు పుతిన్ కాదన్నట్లయితే, దానిని ఒక కారణంగా చూపుతూ, ఇక ట్రంప్‌ను తమ వైపు తిప్పుకోవటం. ఒకవైపు ఇదంతా జరుగుతుండగానే యూరోపియన్ నాయకులు, ఉక్రెయిన్ అధ్యక్షుడు కలిసి ఇందుకు ఇందుకు సమాంతరంగా ఒక పథక రచన చేయటం గమనించదగ్గది. అది, రష్యాపై తాము మరిన్ని ఆర్థిక ఆంక్షలు ప్రకటిస్తూ, అమెరికా చేత కూడా ప్రకటింప చేయటం.కాని, ఆ పని చేసినట్లయితే చర్చలు మునుముందు ఇంకా కష్టమవుతాయిని, కనుక తాము, ఆపని చేయబోమని ట్రంప్‌తోపాటు ఆయన విదేశాంగ మంత్రి మార్కోరూబియో వెంటనే స్పష్టం చేసారు. ఆ విధంగా బేతాళుడు విక్రమార్కుని భుజం పై నుంచి మరోమారు మాయమై చెట్టెక్కాడు. అయినా విసుగుచెందని విక్రమార్కుడు బ్రస్సెల్స్‌లో 20వ తేదీన సమావేశమై అమెరికా అధ్యక్షునిపై ఆగ్రహం ప్రకటించాడు. రష్యాపై మరిన్ని ఆర్థిక ఆంక్షలు తామే విధించగలమని ఆ జాబితా సిద్ధం చేయగలమని హెచ్చరించాడు. వాటికి తాము బెదరబోమని ఆ వెంటనే రష్యా జవాబిచ్చింది. బయటి ప్రపంచానికి లెక్కలు ప్రచారంలో లేవు గాని, రష్యాపై ఇప్పటికి 21,692 ఆంక్షలున్నాయంటే నమ్మటం కష్టం. కాని అవి రష్యాను లొంగదీయలేకపోవటమే గాక, ఈ మూడేళ్లలో రష్యా ఆదాయం పెరుగుతూనే ఉండటం యూరప్‌కు నమ్మలేనది ఉంది.అసలు సమస్య ఎక్కడవస్తున్నదంటే, యూరప్ నాయకులు తమ వలసవాద, సామ్రాజ్యవాద ధోరణులు నుంచి బయటపడలేకపోతున్నారు. నాటో సైనిక కూటమిని మరింతగా విస్తరించి రష్యాను దెబ్బ తీయటం వారి పరమ లక్ష్యం. అందుకోసం ఉక్రెయిన్‌ను ఒక పావుగా ఉపయోగించుకుంటున్నారు. ఇది బాగా అర్థమైనందునే ట్రంప్ వారికి మద్దతు నివ్వటం లేదు. మారుతున్న కాలంలో యుద్ధాలు గాక అభివృద్ధి అవసరమనే ధోరణిని అమెరికా అధ్యక్షుడు అనూహ్యమైన రీతిలో చూపుతున్నప్పటికీ వారికి వివేకం కలుగటంలేదు. రష్యా వ్యతిరేక యుద్ధంలోకి అమెరికా రాగల అవకాశం లేదు.

# విపక్షరాష్ట్రాల్లో ఇడి దూకుడు




సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)పై మరోసారి సుప్రీం కోర్టు ఆగ్రహించడం తాజాగా చర్చనీయాంశమైంది. గత ఏడాది మే నెలలో ఇడి దర్యాప్తు తీరుపై ఎన్నో ఫిర్యాదులు రావడంతో సుప్రీం కోర్టు తీవ్రంగా మందలించింది. దర్యాప్తుల సమయంలో భయోత్పాత వాతావరణం సృష్టించవద్దని హెచ్చరించింది. అయినాసరే ఇడి వ్యవహారంలో మార్పు రాలేదన్న విమర్శలు వస్తున్నాయి. చాలా కేసుల దర్యాప్తులో ఇడి తనకున్న అసాధారణ అధికారాలతో దూకుడుగా వ్యవహరిస్తోందని గత కొన్ని సంఘటనల బట్టి తెలుస్తోంది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వం నిర్వహించే మద్యం రిటైలర్ టాస్మాక్‌లో రూ. 1000 కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఈ ఏడాది మార్చిలో ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఇడి సోదాలు జరిపింది. ఇటీవల మళ్లీ మేనెల ఆరంభంలో టాస్మాక్ అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. ఈ అవకతవకలపై రాష్ట్రపోలీసులు, అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఇడి మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఇడి సోదాలు చేస్తోందని, టాస్మాక్ అధికారులను హింసిస్తోందని తమిళనాడు ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. దీంతో తమిళనాడు ప్రభుత్వం, టాస్మాక్ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో తాజాగా సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఇడి తీరును తప్పుపట్టింది. సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఆగ్రహించింది. కర్ణాటక హెూం మంత్రి జి. పరమేశ్వరకు చెందిన విద్యాసంస్థల్లో కూడా బుధవారం (మే 21) ఇడి సోదాలు చేపట్టడం కలకలం రేపుతోంది. ఈ విద్యాసంస్థలు గత కొన్నేళ్లుగా పేరుపొందినవే. కర్ణాటక ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాదరణ పొందుతుండడంతో బిజెపి కన్నెర్రనౌతోందని అందుకే దర్యాప్తు సంస్థలతో భయపెడుతోందని, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడానికి ప్రయత్నిస్తోందని కర్ణాటక కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది.కన్నడ నటి రన్యారావు బంగారం స్మగ్లింగ్ కేసులో కర్ణాటక హెూం మంత్రి విద్యాసంస్థలకు, రన్యారావుకు మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు ఇడి అనుమానిస్తోంది. ఈ దాడులు వెనుక కేంద్రంలోని అధికార బిజెపి ప్రేరణ ఉందని కర్ణాటక కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. గత ఏడాది రూ. 2000 కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో అప్పటి చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్‌ను ఇరికించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రయత్నిస్తోందని, దీనికోసం తమ రాష్ట్రంలో భయానక పరిస్థితి కల్పిస్తోందంటూ చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విధి నిర్వహణలో భాగంగా అవతలివారిని బెదిరించి భయపెట్టడం మంచిది కాదని సుప్రీం కోర్టు ఇడిని మందలించింది. మనీలాండరింగ్ చట్టం లోని కొన్ని నిబంధనలను కేంద్ర దర్యాప్తు సంస్థలు దుర్వినియోగం చేసి భయపెట్టడం, వేధించడం వంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉందని కూడా చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సుప్రీం కోర్టు దృష్టికి తెచ్చింది.ఆనాడు చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ వ్యవహారం సాగడం రాజకీయంగా అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికే అన్న అపవాదు కూడా వచ్చింది. కర్ణాటకలో వాల్మీకి ఎస్‌టి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇరుక్కునేలా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేరును తెరపైకి తీసుకురాడానికి కూడా ఇడి పావులు కదిపినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈమేరకు ఇడి అధికారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని కర్ణాటక రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ కల్లేష్ బి ఫిర్యాదు చేయడంతో ఇడి అధికారులు ఇద్దరిపై కర్ణాటకలో ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే కర్ణాటక హైకోర్టు దీనిపై స్టే విధించడంతో ఈ వ్యవహారానికి బ్రేకు పడింది. నగదు అక్రమ చలామణీ జరిగిందని ఇడి పెడుతున్న కేసుల్లో చాలావరకు శిక్షలు పడడం తక్కువే అని సుప్రీం కోర్టు కూడా గతంలో వ్యాఖ్యానించింది.పక్కాగా సాక్షాధారాలు సేకరించడంలో ఇడి వైఫల్యాన్ని సుప్రీం ఎత్తి చూపింది. 2014 2024 మధ్య కాలంలో నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద 5297 కేసులు పెట్టగా, వాటిలో 40 కేసుల్లో మాత్రమే శిక్షలు పడ్డాయని కేంద్ర హెూంశాఖ గత ఏడాది వెల్లడించిన సంగతి ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే మద్యం రిటైలర్ టాస్మాక్‌పై సోదాలు కూడా దూకుడుగా హద్దులు దాటుతుండడమే అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడం ఇడి విశ్వసనీయతకు తీరని కళంకం. టాస్మాక్‌పై జరుగుతున్న మనీ లాండరింగ్ దర్యాప్తుపై సుప్రీం స్టే విధించడం ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అంశం. తమిళనాడు ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు బిజెపి కుట్రల్లో ఇదో భాగంగా తమిళనాడు ప్రభుత్వం విమర్శిస్తోంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ వంటి దర్యాప్తు సంస్థల దాడులు విచక్షణా రహితంగా సాగుతున్నాయన్న అపవాదు చాలా కాలంగా వినిపిస్తోంది.కేంద్రం కనుసన్నల్లోనే ఇవి పనిచేస్తున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న విపక్ష పాలిత రాష్ట్రాల పైనే ఈ దాడులు టార్గెట్ చేసుకుంటున్నాయి. ఆయా వర్గాల ఆస్తులు జప్తు అవుతన్నాయి. ఇడి జప్తు చేసిన ఆస్తుల పరిస్థితి పరిశీలిస్తే యుపిఎ ప్రభుత్వ హయాంలో 200405 నుంచి 201314 వరకు కేవలం రూ. 5346 కోట్ల ఆస్తులే జప్తు కాగా, మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 నుంచి 2022 వరకు రూ. 99,356 కోట్ల విలువైన ఆస్తులు జప్తు అయ్యాయి. అలాగే ఇడి కేసుల్లో 95% ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లో నమోదైనవే.

ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..



# బాబోయ్..మరోమారు ఢిల్లీని వణికిస్తున్న కరోనా వైరస్..

దీంతో ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అనవసరంగా బయటకు వెళ్లకూడదని, మాస్క్ ధరించడం, భౌతికదూరం పాటించడం కీలకమని హెచ్చరించారు. కరోనా మళ్లీ వ్యాపించకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. అటు ఏపీలో రెండు కరోనా కేసులు నమోదైనట్టుగా సమాచారం.దేశ రాజధాని ఢిల్లీలో కరోనా వైరస్ మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది. ఢిల్లీలో ఒకే రోజులో 23 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదుకావటం కలకలం రేపుతోంది. దీంతో ఢిల్లీ వైద్య ఆరోగ్యశాఖ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 257 కోవిడ్ యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అయితే కరోనా కేసుల పట్ల ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.ఢిల్లీలో వైరస్ వ్యాప్తి వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు, ఒళ్లునొప్పులు ఉంటే తక్షణమే టెస్టులు చేయించుకోవాలని.. పాజిటివ్ నిర్ధారణ అయితే వెంటనే హోమ్ క్వారంటైన్ కావాలని ఆదేశించారు.ఇదిలా ఉంటే, కర్నాటక రాష్ట్రం బెంగళూరులో 9నెలల చిన్నారికి కరోనా పాజటివ్‌గా నిర్ధారణ అయింది. ఇటు తెలంగాణలోనూ వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది.



హైదరాబాద్‌లోనూ కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్టుగా తెలిసింది. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని ఒక డాక్టర్ కి కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. స్థానికులంతా జాగ్రత్తగా ఉండాలని, అనవసరంగా బయటకు వెళ్లకూడదని సూచించారు. మాస్క్ ధరించడం, భౌతికదూరం పాటించడం కీలకమని హెచ్చరించారు. కరోనా మళ్లీ వ్యాపించకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. అటు ఏపీలో రెండు కరోనా కేసులు నమోదైనట్టుగా సమాచారం.

# భారతీయ విద్యార్థులకు మరో బిగ్ షాక్.. స్టడీ పర్మిట్లకు కోత విధించిన కెనడా..!

అమెరికా తర్వాత భారతీయ విద్యార్థుల కలల ప్రపంచం కెనడా. కానీ మన విద్యార్థుల ఆశలను చిదిమేస్తోంది కెనడా ప్రభుత్వం. భారతీయ విద్యార్థులకు తలుపులు మూసేస్తోంది. వీసాలను గణనీయంగా తగ్గించేస్తోంది. అక్కడ ఇప్పటికే ఉన్న విద్యార్థులు పార్ట్‌టైమ్ జాబ్‌లు కూడా దొరక్క అల్లాడిపోతున్నారు. తాజా ఉత్తర్వులతో మరింత గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి.%అమెరికా తర్వాత భారతీయ విద్యార్థుల కలల ప్రపంచం కెనడా. కానీ మన విద్యార్థుల ఆశలను చిదిమేస్తోంది కెనడా ప్రభుత్వం. భారతీయ విద్యార్థులకు తలుపులు మూసేస్తోంది. వీసాలను గణనీయంగా తగ్గించేస్తోంది. అక్కడ ఇప్పటికే ఉన్న విద్యార్థులు పార్ట్‌టైమ్ జాబ్‌లు కూడా దొరక్క అల్లాడిపోతున్నారు. తాజా ఉత్తర్వులతో మరింత గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి:ారతీయ విద్యార్థులకు స్టడీ పర్మిట్లలో కెనడా దాదాపు 31శాతం కోతపెట్టింది. %×=జజ% గణాంకాలు చూస్తుంటే కెనడాపై భారతీయ విద్యార్థులు ఇక ఆశలు వదులుకోవాల్సిందే. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో కెనడాలో భారతీయ విద్యార్థుల స్టడీ పర్మిట్లు 31శాతం తగ్గాయి. 2028 నాటికి కెనడా జనాభాలో తాత్కాలిక నివాసితులను 5శాతానికి పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది అక్కడి ప్రభుత్వం. ఈ ఏడాది దేశంలోకి విదేశీ విద్యార్థులకు అనుమతులను 4లక్షల 37వేలకు పరిమితం చేసింది.2025 మొదటి త్రైమాసికంలో కేవలం 30వేల 640మంది భారతీయ విద్యార్థులకే కెనడాలోకి ఎంట్రీ లభించింది. 2024లో ఇదే పీరియడ్‌లో 44వేల295 మందిని అనుమతించిన కెనడా.. ఏడాది తిరిగేసరికి వీసాల్లో ఏకంగా 31శాతం కోత విధించింది. 2023 చివరి నుంచీ దేశంలోకి వలసలను అరికట్టడానికి కెనడా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలతో విద్యార్థులపై దాని ప్రభావం పడుతోంది. 2023లో కెనడా మొత్తం 6లక్షల 81వేల155 స్టడీ పర్మిట్లు జారీ చేసింది. వాటిలో 2లక్షల 78వేలమంది భారతీయులు. 2024లో మొత్తం పర్మిట్ల సంఖ్య 5లక్షల16వేల 275కి పడిపోయింది, భారతీయ విద్యార్థుల సంఖ్య




లక్షా 88వేల 465కి తగ్గింది.విద్యార్థులు, విదేశీ కార్మికులతో సహా కెనడాలో టెంపరరీ రెసిడెంట్స్ సంఖ్య 2028 నాటికి దేశ జనాభాలో 5శాతానికి మించకూడదనే నియమం పెట్టుకుంది అక్కడి ప్రభుత్వం. అందులోభాగంగానే 2025కి స్టడీ పర్మిట్‌లను %×=జజ% 4లక్షల 37వేలకు పరిమితం చేసింది. స్టడీ పర్మిట్ నిబంధనల్లోనూ మార్పులు చేసింది. దీంతో కెనడాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది.జస్టిస్ ట్రూడో ఉన్నన్నాళ్లూ కెనడా– భారత్ మధ్య సత్సంబంధాలు లేవు. మార్క్ కార్నీ కెనడా ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక కూడా పెద్ద మార్పేమీ లేదు. విదేశీ విద్యార్థుల సంఖ్య భారీగా ఉండటం.. గృహ, ఆరోగ్య, ఇతర ప్రజాసేవలకు భారంగా మారుతోందని భావిస్తోంది కెనడా. అందుకే భారతీయ విద్యార్థులకు కేటాయించే స్టడీ పర్మిట్లను 31శాతం తగ్గించింది. అదే సమయంలో చైనా విద్యార్థులను మాత్రం కేవలం 3శాతానికే కుదించింది.

# రష్యాలో భారత ఎంపీల బృందం పర్యటనలో కలకలం.. మాస్కో ఎయిర్‌పోర్ట్ మూసివేసిన అధికారులు





### మతం అడిగి 26 మంది పౌరులను ఉగ్రవాదులు చంపారని వెల్లడి

### కశ్మీర్‌కు ఆర్థిక మూలాధారమైన పర్యాటకాన్ని దెబ్బతీసే కుట్ర అన్న జైశంకర్

### ఆర్మీ చీఫ్ అభిప్రాయాలకు, ఉగ్రవాదుల చర్యలకు మధ్య సంబంధం ఉందని వ్యాఖ్య

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ తీవ్ర మతతత్వ దృక్పథం ఉందని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఆరోపించారు. ఆ ఉగ్రదాడికి దారితీసింది మునీర్ యొక్క మతతత్వమేనని ఆయన అన్నారు. ఈ దాడిలో ఉగ్రవాదులు మతాన్ని ప్రాతిపదికగా చేసుకుని 26 మంది అమాయక పౌరులను దారుణంగా హత్య చేశారని ఆయన గుర్తుచేశారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన పర్యాటకాన్ని దెబ్బతీయడానికి, ఉద్దేశపూర్వకంగా మత ఘర్షణలు సృష్టించడానికే ఈ దాడికి పాల్పడ్డారని జైశంకర్ ఒక డచ్ బ్రాడ్‌కాస్టర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ (ప్రస్తుతం ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి పొందారు) ఇటీవల చేసిన వ్యాఖ్యలు కూడా ఆయన మతతత్వ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. "తాము హిందువుల కంటే భిన్నమని మీ పిల్లలకు బోధించండి" అని పాక్ పౌరులకు మునీర్ పిలుపునివ్వడం, కశ్మీర్‌ను పాకిస్థాన్ 'జీవనాడి'గా అభివర్ణించడం వంటివి ఉద్రిక్తతలను మరింత పెంచాయని జైశంకర్ పేర్కొన్నారు.పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు, ఉగ్రవాదుల చర్యలకు మధ్య స్పష్టమైన సంబంధం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ఇదే సమయంలో, పీఓకే భారత్‌లో అంతర్భాగమని, దానిని పాకిస్థాన్ తిరిగి అప్పగించాలని జైశంకర్ మరోసారి డిమాండ్ చేశారు.

# పానీపూరీ అమ్ముతూ ఇస్రోలో జాబ్ కొట్టిన రాందాస్.. సక్సెస్ స్టోరీ ఏంటంటే..!






ఆగస్టు 2024లో అతను శ్రీహరికోటలోని ఇస్రో కేంద్రంలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆయన మే 19, 2025న జాయినింగ్ లెటర్‌తో శ్రీహరికోటలోని ఇస్రో కేంద్రంలో చేరారు. ఓ పేద కుటుంబంలో జన్మించిన రాందాస్ పట్టుదల, దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసంతో కష్టపడి ఇస్రోలో టెక్నీషియన్ ఉద్యోగం సాధించారు. ఆయన కథ ఎందరికో స్ఫూర్తిదాయకం అంటున్నారు నెటిజన్లు.మీకు ఏదైనా సాధించాలనే కోరిక, తపన ఉంటే కష్టాలు మిమ్మల్ని ఆపలేవని అంటారు. అందుకు మీరు నిరంతరం కష్టపడి పనిచేయాల్సి ఉంటుంది..అలాంటిదే ఒక యువకుడి సక్సెస్ స్టోరీని మనం తెలుసుకోబోతున్నాం. రోడ్డుపై గోల్‌గప్ప అమ్ముకునే వ్యక్తి ఏకంగా అంతరిక్షంలోకి ఎగురుతున్నాడు. అవును మీరు చదివింది నిజమే..పానీ పూరీ అమ్ముతూ జీవనం సాగించే ఒక యువకుడు ఇస్రోలో ఉద్యోగం సంపాదించాడు. ప్రస్తుతం అతను ఇస్రోలో టెక్నీషియన్ విభాగంలో పనిచేస్తున్నాడని తెలిసింది. ఒక గ్రామం నుండి మరో గ్రామానికి బండిలో వాటర్‌బాల్స్, పానీపూరీ అమ్ముతూ అంతరిక్ష పరిశోధన సంస్థలో ఉద్యోగం ఎలా సంపాదించగలిగాడు..? రాందాస్ సక్సెస్ స్టోరీ ఏంటో ఇక్కడ తెలుసుకుందాంమహారాష్ట్రలోని గోండియా జిల్లాలోని నందన్ నగర్‌కు చెందిన గోల్గప్పా విక్రేత రాందాస్ ప్రస్తుతం ఇస్రోలో టెక్నీషియన్ విభాగంలో పనిచేస్తున్నాడు. అతని తండ్రి డోంగర్గావ్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్యూన్ గా పనిచేసి ఇటీవలే పదవీ విరమణ చేశారు. అతని తల్లి గృహిణి. ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో అతను బి.ఎ. తర్వాత చదువుకోలేకపోయాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రాందాస్ పగటిపూట పానీపూరీ అమ్ముతూ.. రాత్రిపూట చదువుకుని తన లక్ష్యాన్ని నెరవేర్చుకున్నారు.2023 సంవత్సరంలో ఇస్రో అప్రెంటిస్ ట్రైనీ పోస్టుల కోసం నియామక ప్రకటన జారీ చేసింది. ఆ సమయంలో రాందాస్ ఒక ఖాళీకి దరఖాస్తు చేసుకున్నాడు. అతను నాగ్‌పూర్‌లో ఆ పోస్టు కోసం పరీక్ష రాశాడు. ఆగస్టు 2024లో అతను శ్రీహరికోటలోని ఇస్రో కేంద్రంలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆయన మే 19, 2025న జాయినింగ్ లెటర్‌తో శ్రీహరికోటలోని ఇస్రో కేంద్రంలో చేరారు. ఓ పేద కుటుంబంలో జన్మించిన రాందాస్ పట్టుదల, దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసంతో కష్టపడి ఇస్రోలో టెక్నీషియన్ ఉద్యోగం సాధించారు. ఆయన కథ ఎందరికో స్ఫూర్తిదాయకం అంటున్నారు నెటిజన్లు.

# అక్కడ ఎలుకలే అమ్మవారి స్వరూపం.. భక్తులు పెట్టిన ప్రసాదం తింటే అమ్మవారి అనుగ్రహం ఉన్నట్లే..






రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాలో ఉన్న ప్రసిద్ధ కర్ణి మాత ఆలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందర్శించారు. ఈ ఆలయం విశ్వాస కేంద్రంగా మాత్రమే కాదు దీని ప్రత్యేకమైన సంప్రదాయం కారణంగా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఎలుకలను అమ్మవారి స్వరూపంగా భావించి పూజించే ఈ ఆలయ ప్రాచీన చరిత్ర.. దాని ప్రత్యేక సంప్రదాయం గురించి తెలుసుకుందాం.

%రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాలోని దేశ్నోక్‌లో కర్ణి మాత ఆలయం ఉంది. దీనిని ఎలుకల ఆలయం అని కూడా పిలుస్తారు. ఈ ఆలయం దుర్గా దేవి అవతారంగా భావించే కర్ణి మాతకు అంకితం చేయబడింది. ఈ ఆలాయానికి సంబంధించిన అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇక్కడ భారీ సంఖ్యలో నల్ల ఎలుకలు యదేశ్చగా తిరుగుతాయి. వీటిని కాబా అని పిలుస్తారు. ఇక్కడ భక్తులు ఈ ఎలుకలకు ప్రసాదాన్ని తినిపిస్తారు. అయితే భక్తుల పెట్టిన ప్రసాదాన్ని ఎలుకలు తిన్నా.. తాకినా, అవి తినగా మిగిలిపోయిన వాటిని తిన్నా, అది శుభ సంకేతంగా పరిగణిస్తున్నారు.

ఆలయ నమ్మకం ప్రకారం ఈ ఎలుకలు సాధారణ జీవులు కావు, అవి కర్ణి మాత వారసులు , అనుచరుల పునర్జన్మలు. ఒక పురాతన పురాణం ప్రకారం కర్ణి మాత సవతి కొడుకు మరణించిన తరువాత, ఆమె యమరాజును బ్రతికించమని ప్రార్థించింది. యమరాజు ఎలుకగా పునర్జన్మిస్తాడని వరం ఇచ్చాడు. అప్పటి నుంచి ఎలుకలు కర్ణి మాత ఆలయంలో నివసిస్తాయనే సంప్రదాయం ఉంది. ఈ ఆలయంలో కొన్ని తెల్ల ఎలుకలు కూడా కనిపిస్తాయి. ఇవి చాలా అరుదు. ఈ తెల్ల ఎలుకలను కర్ణి మాతకు చిహ్నంగా భావిస్తారు. వాటి దర్శనం చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఏ భక్తుడు అయినా సరే తెల్ల ఎలుకను చూస్తే.. అతని కోరికలు ఖచ్చితంగా నెరవేరుతాయని అంటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కర్ణి మాత ఆలయాన్ని సందర్శించిన తర్వాత ఈ ప్రత్యేకమైన ఆలయం, దీని సంప్రదాయాల వైపు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజల దృష్టిని మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఈ పర్యటన ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉండటమే కాదు రాజస్థాన్ సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ప్రోత్సహిస్తుంది.కర్ణి మాత ఆలయం భారతదేశం నుంచి మాత్రమే కాదు ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ ఆలయం దాని ప్రత్యేక అనుభవం, ప్రత్యేక మత సంప్రదాయం కారణంగా విదేశీ పర్యాటకులలో కూడా బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఆలయ నిర్మాణం రాజస్థానీ శైలిలో నిర్మించబడింది. దీనిలో అందమైన చెక్కడాలు, పాలరాయి పనితీరు చూడ చక్కగా ఉంటుంది. ఆలయ ప్రధాన ద్వారాలు వెండితో తయారు చేయబడ్డాయి . వాటిపై దేవతలు, దేవతలు, పౌరాణిక కథలను తెలియజేసే అందమైన చెక్కడాలు ఉన్నాయి. ఈ ఆలయంలో రోజుకు అనేకసార్లు హారతి , భజనలు నిర్వహిస్తారు, ఇందులో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొంటారు. కర్ణి మాత ఆలయం కేవలం ఆధ్యాత్మిక ప్రదేశం మాత్రమే కాదు.. రాజస్థాన్ కి సంబంధించిన గొప్ప సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా కూడా పరిగణించబడుతుంది.

# గ్యాంగ్‌రేప్ నిందితులకు బెయిల్.. భారీ ఊరేగింపుతో ఊర్లోకి ఘన స్వాగతం

ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. 2024 జనవరిలో ఓ జంటపై దాడి చేసి, మహిళపై అత్యాచారం చేసిన కేసులో తాజాగా బెయిల్ పొందిన ఏడుగురు నిందితులు అక్కి ఆలూర్ ప్రాంతంలో బైక్‌లు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. లౌడ్ స్పీకర్లతో మ్యూజిక్ పెట్టుకొని నినాదాలు చేశారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.%కర్ణాటకలోని ఒక షాకింగ్ కేసు వెలుగులోకి వచ్చింది. హవేరీ జిల్లాకు చెందిన ఏడుగురు గ్యాంగ్‌రేప్ నిందితులు జైలు నుంచి విడుదలైన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. ఓపెన్ కార్ల కాన్వాయ్‌లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్లు, బైకులతో రోడ్‌షో నిర్వహిస్తూ.. వారిని హీరోలుగా స్వాగతించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. 2024 జనవరిలో ఓ జంటపై దాడి చేసి, మహిళపై అత్యాచారం చేసిన కేసులో తాజాగా బెయిల్ పొందిన ఏడుగురు నిందితులు అక్కి ఆలూర్ ప్రాంతంలో బైక్‌లు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. లౌడ్ స్పీకర్లతో మ్యూజిక్ పెట్టుకొని నినాదాలు చేశారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.మే20 మంగళవారం నాడు హవేరి సెషన్స్ కోర్టు నిందితులకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో వారికి తమ స్నేహితులు హీరో తరహా స్వాగతం ఏర్పాటు చేశారు. వారంతా గత 17 నెలలకు పైగా వీరంతా జ్యుడీషియల్ కస్టడీలో జైలులో ఉన్నారని తెలిసింది.